తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 297 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం ఫిబ్రవరి 04, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## రైల్వే కేటాయింపుల్లో ఉభయ
# తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

- తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు
- కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాం
- త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు
- రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



**న్యూఢిల్లీ, 3 (తెలుగు - వెలుగు):** తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి

వివరాలు 2లో

## డిప్యూటి సిఎం భట్టితో
# బిసి కమిషన్ సభ్యుల భేటీ

**హైదరాబాద్, 3 (తెలుగు - వెలుగు):** డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో బీసీ కమిషన్ సమావేశం అయ్యింది. ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతి భాపూలే ప్రజా భవన్ లో మల్లు భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పులు, అభ్యంతరాలు స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను వివరించారు. బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీ రంగు డిప్యూటీ సిఎం భట్టితో చర్చించడం జరిగింది. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రితో కూలంకషంగా చర్చించడం జరిగింది. బిసి కమిషన్ కు మరిన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై సవివరంగా చర్చించారు.



## ఉప ఎన్నికలకు
# సిద్ధం కండి

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు
- సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం
- పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కెటిఆర్ పిలుపు
- కెటిఆర్ పిటిషన్‌ను 10వతేదీకి వాయిదా వేసిన సుప్రీం

**హైదరాబాద్, 3 (తెలుగు - వెలుగు):** బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ సోమవారం నాటికి వాయిదా పడింది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



కాలయాపన చేస్తున్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే, ఫిరాయింపులపై

వివరాలు 2లో

## 30 ఏళ్లుగా శాంతియుత
# ఉద్యమం చేశాం

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ



**హైదరాబాద్, 3 (తెలుగు - వెలుగు):** తమ ఉద్యమంలో గత 30 ఏళ్లలో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు చోటివ్వకుండా తమ ఉద్యమం సాగిందన్నారు.

వివరాలు 2లో

## కలెక్టర్ ఎదుటే
# పరస్పర వాగ్వాదం

- తండ్రీకొడుకులు మోహన్ బాబు, మనోజ్‌ల ఫిర్యాదులు
- తన ఆస్తిలో అక్రమాలను తొలగించాలన్న మోహన్ బాబు



**హైదరాబాద్, 3 (తెలుగు - వెలుగు):** మెజిస్ట్రేట్ ఎదుట మంచు మనోజ్, మంచు మోహన్ బాబు పరస్పరం దూషణలకు దిగారు. మంచు మోహన్ బాబు ఫిర్యాదుతో ఇద్దరిని జిల్లా కలెక్టర్ విచారణకు పిలిచారు. ఆ క్రమంలో సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు వీరిద్దరు హాజరయ్యారు. దీంతో వారిద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. జిల్లా కలెక్టర్ వారిద్దరిని రెండు గంటల పాటు విచారించారు. అయితే వచ్చే వారం మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని వారిద్దరిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మరోవైపు తల్లిదండ్రులు, వృద్ధులు సంరక్షణ చట్టం కింద తనకు

వివరాలు 2లో



# కెసిఆర్‌కు
# లీగల్ నోటీసులు

**హైదరాబాద్, 3 (తెలుగు - వెలుగు):** బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ కు లీగల్ నోటీస్ జారీ అయ్యింది. అసెంబ్లీకి గైర్హాజరు నేపథ్యంలో కేసీఆర్‌కు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ ఇవాళ ఈ నోటీసులు పంపింది. అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్‌పై అనర్హత వేటు వేయాలని, శాసన సభలో అపోజిషన్ లీడర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని మాజీ సీఎం కేసీఆర్‌కు సభలో సభ్యునిగా కొనసాగే అర్హత లేదని నోటీసులో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కేసీఆర్ పోరాటం చేయాలని, లేదంటే అసెంబ్లీకి రాని కేసీఆర్‌ను వెంటనే అపోజిషన్ లీడర్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు స్పీకర్ సమన్లు జారీ చేసి వివరణ కోరాలని పేర్కొంటూ అసోసియేషన్ తరపు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా లీగల్ నోటీసులు పంపించారు.

# కుంభమేళా తొక్కిసలాట దుర్ఘటన దురదృష్టకరం

- అధికారులపై చర్యలు తీసుకోవాలన్న పిల్ తిరస్కరణ
- అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సుప్రీం సూచన




## కులగణనలో పాల్గొనని వాళ్లు
# మళ్లీ వివరాలివ్వొచ్చు

- అన్ని వర్గాలకు ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- తప్పడు వార్తల వ్యాప్తి చేయడం బలహీన వర్గాలపై దాడే
- వివరాలకు వచ్చిన అధికారులుపై కుక్కలను వదిలారు
- బీసీ రిజర్వేషన్లపై ప్రతి పార్టీ తమ వైఖరి స్పష్టంచేయాలి
- ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటాం
- బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, 3 (తెలుగు - వెలుగు):** రాష్ట్రంలో 96శాతం సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే చేశామని, సర్వేలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు ఫలాలు అందాలనే ఉన్నత లక్ష్యంతోనే కులగణన సర్వే చేశామని చెప్పారు. సర్వేకు వెళ్లిన అధికారులపైకి కుక్కలను వదిలారని,

వివరాలు 2లో

## కృత్రిమ మేధలో
# రాణించేలా ఏఐ వర్సిటీ

- ఏఐ అంటే హైదరాబాద్ స్ఫురించేలా చేస్తాం
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్, 3 (తెలుగు - వెలుగు):** తెలంగాణ యువతను 'కృత్రిమ మేధ'లో నిపుణులుగా తీర్దిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏఐ సిటీని

వివరాలు 2లో

## కేంద్ర బడ్జెట్‌లో
## తెలంగాణకు అన్యాయం



# 30 ఏళ్లుగా శాంతియుత ఉద్యమం చేశాం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చెప్పుల తయారీ, డప్పు వాయిద్యం తమకు వారసత్వంగా వచ్చాయన్నారు. తమ మూలాలు కాపాడుకునేందుకు త్వరలో సాంస్కృతిక కార్యక్రమం చేపడతామని చెప్పారు. 'ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994లో మొదలుపెట్టాం. 1996 మార్చిలో మొట్టమొదటి బహిరంగసభ నిర్వహించాం. ఉద్యమ విస్తరణ కోసం మొదటి రెండేళ్లు పనిచేశాం. వర్గీకరణ కోసం హైదరాబాద్‌లో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించాం. లక్షలమందిని సమీకరించినా ఎప్పుడూ సమస్య రాలేదు. ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదు. అలా చేస్తే ఇన్నేళ్లు ఉద్యమం నిలబడేది కాదు. అస్తిత్వం కోసమే మా సాంస్కృతిక ప్రదర్శన. దీనికి అనుమతిస్తే శాంతిభద్రతల సమస్య వస్తుందనడం అన్యాయం. ఆరు అంశాలు చూపుతూ అనుమతి నిరాకరిస్తూ నోటీసులు ఇచ్చారు. దానికి వివరణ ఇస్తూ మరో వినతిపత్రం ఇస్తాం. గాంధేయ మార్గంలోనే ప్రయాణం కొనసాగిస్తాం. లక్ష డప్పులు, వేయి గొంతుకల కార్యక్రమానికి సీఎం అనుమతి ఇవ్వాలి. ఫిబ్రవరి 7న కార్యక్రమం అనుమతికి మరోసారి వినతిపత్రం ఇస్తాం. గిన్నిస్ బుక్‌లో చోటు దక్కేలా కార్యక్రమం ఉండబోతోంది.' అని మందకృష్ణ మాదిగ అన్నారు.

# కలెక్టర్ ఎదుటే పరస్పర వాగ్వాదం

(మొదటి పేజీ తరువాయి)

భద్రత కల్పించాలంటూ జిల్లా కలెక్టర్‌ను కోరారు. అలాగే తన ఆస్తులను సైతం కాపాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆస్తి అంతా తాను కష్టపడి సంపాదించిందని జిల్లా కలెక్టర్‌కు మోహన్ బాబు వివరించారు. అలాంటి ఈ ఆస్తిలో ఎవరి హక్కు లేదని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే తనకు సంబంధించిన ఆస్తిలో మంచు మనోజ్ ఉన్నారని.. అతడిని అందులోనుంచి ఖాళీ చేయించాలని కోరారు. తల్లిదండ్రులు, వృద్ధులు, సంరక్షణ, పోషణ చట్టం కింద తనకు రక్షణ కల్పించాలంటూ కొద్దిరోజుల క్రితం తన ప్రతినిధితో మోహన్‌బాబు లేఖ పంపించారు. బాలాపూర్ మండలం జల్‌పల్లి గ్రామంలో తానుంటున్న ఇంట్లోకి మనోజ్ అక్రమంగా ప్రవేశించారని, ఆస్తులు కావాలంటూ డిమాండ్ చేస్తున్నారని అందులో పేర్కొన్నారు. మోహన్‌బాబు వేసిన పిటిషన్‌పై రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ఎదుట ఇటీవల మంచు మనోజ్ హాజరై వివరణ ఇచ్చారు. తాజాగా ఇవాళ మోహన్‌బాబు, మనోజ్ ఇద్దరూ కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఎదుట హాజరై ఆస్తి తగాదాలకు సంబంధించిన వివరాలు అందజేశారు. దాదాపు 2గంటల పాటు జిల్లా మేజిస్ట్రేట్ ఇద్దరినీ విచారించారు. తన ఆస్తులను మనోజ్ అక్రమంగా ఆక్రమించారని మోహన్‌బాబు ఫిర్యాదు చేశారు. 'నా స్వార్జిత ఆస్తిపై ఎవరికీ హక్కు లేదు. మనోజ్ నా ఆస్తులు నాకు అప్పగించాలి' అని మోహన్‌బాబు స్పష్టం చేశారు. వచ్చే వారం మరోసారి హాజరుకావాలని మేజిస్ట్రేట్ ఆదేశించారు. విచారణ ముగిసిన తర్వాత మోహన్ బాబు, మనోజ్ మీడియాతో మాట్లాడకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# తెలంగాణ ఈఏపీ సెట్ ఖరారు

**హైదరాబాద్, 3 (తెలుగు - వెలుగు):** తెలంగాణ ఈఏపీ సెట్ ఖరారైంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి వెల్లడించింది. ఫిబ్రవరి 22 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి తెలిపింది. ఈఏపీ సెట్ పరీక్షలు జేఎన్‌టీయూ నిర్వహించ నుంది. తెలంగాణ పీజీ ఈసెట్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. మార్చి 17 నుంచి 19 వరకు దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించారు. జూన్ 16 నుంచి 19 వరకు పరీక్షలు జరగనున్నాయి.

# అంగన్ వాడీలకు కేంద్ర వాటా నిధులు పెంచాలి

## - కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవిని కోరిన మంత్రి సీతక్క

**న్యూఢిల్లీ,3 (తెలుగు - వెలుగు):** తెలంగాణలోని అంగన్ వాడీలకు కేంద్ర వాటా నిధులు పెంచాలని కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవిని మంత్రి సీతక్క కోరారు. ఢిల్లీలో సోమవారం కేంద్రమంత్రి అన్నపూర్ణ దేని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సీతక్క వెంట తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఫహీమ్ ఉన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం కోసం అమలు చేస్తున్న స్కీమ్ లకు రాష్ట్రానికి ఎక్కువ నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు సీతక్క. ప్రస్తుతం తెలంగాణలో అమలుచేస్తున్న స్కీమ్ ల వివరాలు, ఖర్చు చేస్తున్న బ్జడెట్, ఇందులో కేంద్రం వాటాపై కేంద్ర మంత్రికి వివరించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరిన్ని పోషకాలతో కూడిన బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం ఇచ్చే నిధులలో వాటా పెంచితే చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు మరిన్ని స్కీమ్ లు అమలు చేయొచ్చని సీతక్క కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బాలామృతం, బాలామృతం ప్లస్, ఐసిడీఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే విధానాన్ని కేంద్ర మంత్రికి వివరించారు సీతక్క.

# రైల్వే కేటాయింపుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నందున ఆలస్యం అవుతోందన్నారు. సోమవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీలించాం. రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తున్నాం. వందే భారత్ ట్రైన్లలో స్లీపింగ్ సీట్లపై ట్రయల్ జరుగుతోంది. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో 1,326 కి.మీ మేర ప్రస్తుతం కవచ్ టెక్నాలజీ ఉందని అన్నారు. మరో 1,026 కి.మీ.మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం. ఈ రైళ్ల ద్వారా పేద ప్రజలు ఎక్కువగా లబ్ది పొందనున్నారు' అని కేంద్ర మంత్రి తెలిపారు. ఏపీలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించామని కేంద్ర మంత్రి తెలిపారు. యూపీఏ హయాంతో పోల్చితే ఈ కేటాయింపులు 11 రెట్లు ఎక్కువన్నారు. రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామని.. ఈ స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు కేటాయించామన్నారు. ఏపీకి మరిన్ని నమో భారత్, వందేభారత్ రైళ్లు కేటాయించామన్నారు. రైళ్ల వేగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికత సాయంతో రైల్వేల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఇప్పటికే అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని.. అందుకే ఏపీ రైల్వే ప్రాజెక్టుల గురించి బ్జడెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# ఉప ఎన్నికలకు సిద్ధం కండి

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి ఈ నెల 10వ తేదీన విచారిస్తామని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన వారిపై వేటు పడటం ఖాయమని, ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ , అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీలో చేరారు. వీళ్లపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు 10కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసే దాకనా అని ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది.

# కులగణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలివ్వొచ్చు

(మొదటి పేజీ తరువాయి)

సర్వే సజావుగా సాగనీయకుండా అనేక అడ్డంకులు సృష్టించారని పొన్నం గుర్తు చేశారు. అప్పుడు సర్వేల్లో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నట్టు మంత్రి చెప్పారు. కులగ ణన సర్వేపై తప్పుడు వార్తలను వ్యాపింపజేయడం అంటే అది బలహీనవర్గాలపై దాడే అవుతుందని చెప్పారు. ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటామని మంత్రి చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కులగణన సమస్యను పరిష్కరించామని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రతి రాజకీయ పార్టీ స్టాండ్ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. సమగ్ర కులగణన సర్వే చేపట్టిన కేసీఆర్.. ఇప్పటి వరకు ఆ వివరాలను బయటపెట్టలేదని పొన్నం ప్రభాకర్ గుర్తు చేశార. పదేండ్ల పాటు సమాచారాన్ని దాచిన ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబంలో కవిత మాత్రమే వివ రాలు ఇచ్చారని చెప్పారు. మిగతా ఎవరూ తమ వివరాలను సర్వే అధికారులకు వెల్లడించలేదని చెప్పారు.

# కుంభమేళా తొక్కిసలాట దుర్ఘటన దురదృష్టకరం

- అధికారులపై చర్యలు తీసుకోవాలన్న పిల్ తిరస్కరణ
- అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సుప్రీం సూచన



**న్యూఢిల్లీ, 3 (తెలుగు - వెలుగు):** కుంభమేళా తొక్కిసలాట సంఘటన దురదృష్టకరమని, ఆందోళన కలిగించే విషయమని సోమవారం సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ సంఘటనకు సంబంధించి ఉత్తరప్రదేశ్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ దేశ వ్యాప్తంగా వచ్చే భక్తుల భద్రత విషయంలో ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలైన పిల్‌ను తిరస్కరించింది. దీనిపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటు చేసుకున్న ఈ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ విశాల్ తివారీ అనే న్యాయవాది ఇటీవల సుప్రీం కోర్టులో పిల్ వేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా రాష్ట్రాలకు స్పష్టమైన విధానపరమైన మార్గదర్శకత్వాలు ఇవ్వాలని అందులో కోరారు. భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా నివారించేలా వీఐపీల కదలికలను ఆపాలని పిటిషన్‌లో ప్రస్తావించారు. దీనిపై యూపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ సంఘటనపై జ్యుడీషియల్ దర్యాప్తు జరుగుతోందని, ఇదే తరహాలో ఓ పిల్ హైకోర్టులో దాఖలైందని సుప్రీంకు తెలియజేశారు. ఇరుపక్షాల వాదనల విన్న అత్యున్నత న్యాయస్థానం తాజా ఆదేశాలు ఇచ్చింది.

# బిజెపి జిల్లాల అధ్యక్షుల నియామకం

- ఏడుగురు రెడ్డీలకు చాన్స్
- 15 మంది బీసీలకు అవకాశం
- వైశ్యులు ఇద్దరు, కమ్మ ఒకరు
- ఎస్సీలు ఇద్దరు, ఎస్టీలు నిల్
- ఒకే ఒక్క మహిళకు దక్కిన చాన్స్



**హైదరాబాద్, 3 (తెలుగు - వెలుగు):** బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా 27 జిల్లాల అధ్యక్షుల ఎంపిక పూర్తయింది. మిగతా ఆరు జిల్లాల అధ్యక్షుల ఎన్నిక త్వరలోనే జరగనుంది. ఈ జిల్లాల్లో పోటీ తీవ్రంగా ఉండటంతో పెండింగ్ లో పెట్టినట్టు సమాచారం. 27 జిల్లాలకు గాను రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఏడుగురు ఉన్నారు. అలాగే వైశ్యులు ఇద్దరు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఒకరు ఉన్నారు. మొత్తంగా 10 మంది ఓసీలకు జిల్లా అధ్యక్ష పదవులు దక్కాయి. 15 మంది బీసీలకు ఈ సారి అవకాశం లభించింది. వీరిలో మున్నూరు కాపులు ఆరుగురు, గౌడ కులస్తులు నలుగురు, ఇతర బీసీలు ఐదుగురు ఉన్నారు. ఇద్దరు ఎస్సీలకు బీజేపీ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ పోస్టులు లభించగా.. ఎస్టీలకు అవకాశం ఇవ్వలేదు. మొత్తంగా 27 జిల్లాల అధ్యక్షుల్లో ఒక మహిళ ఉన్నారు. జనగామ చౌడ రమేష్, ఆసిఫాబాద్ శ్రీశైలం ముదిరాజ్, కామారెడ్డి నీలం చిన్న రాజులు, ములుగు బలరాం, మహబూబ్ నగర్ శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల యాదగిరి బాబు, మంచిర్యాల వెంకటేశ్వర్లు గౌడ్ పెద్దపల్లి సంజీవరెడ్డి ,ఆదిలాబాద్ బ్రహ్మానందరెడ్డిలు నియమితులు అయ్యారు.

# కృత్రిమ మేథలో రాణించేలా ఎఐ వర్సిటీ

(మొదటి పేజీ తరువాయి)

నిర్మించ బోతున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణ.. హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతామన్నారు. ఈ వర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామిక వేత్తలను ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తోన్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పొరేషన్(డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డీటీసీసీ.. భారత్‌లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించి నందుకు శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉద్యోగా వకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభించను న్నాయని చెప్పారు. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించినట్లు శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'యువత వినూత్నంగా ఆలోచించాలి. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్‌వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ.. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు హైదరాబాద్ నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి. అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యమున్న మానవ వనరులను మేం అందిస్తాం. నిశ్చింతగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టొచ్చు' అని శ్రీధర్‌బాబు తెలిపారు.

# రాష్ట్రపతి ముర్ముపై అనుచిత వ్యాఖ్యలు

- సోనియాకు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు

**న్యూఢిల్లీ,3 (తెలుగు - వెలుగు):** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీపై భాజపా ఎంపీలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభోపన్యాసం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగాన్ని ఉద్దేశిస్తూ అభ్యంతరకర పదాలు వాడారని ఆరోపించారు. సోనియా చేసిన వ్యాఖ్యలు రాష్ట్రపతి గౌరవానికి భంగం వాటిల్లేవేనని అందులో పేర్కొన్నారు.'సోనియా గాంధీ వాడిన పదాలు రాష్ట్రపతి స్థాయి, గౌరవాన్ని కించపరిచే విధంగా ఉన్నాయి. అటువంటి వ్యాఖ్యలు పార్లమెంటు సమావేశాల పవిత్రతను కూడా దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాం' అని భాజపా ఎంపీలు పేర్కొన్నారు. ఈ అంశానికి ఉన్న తీవ్రత దృష్ట్యా.. వీటిని పరిగణనలోకి తీసుకొని సోనియా గాంధీపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం పూర్తయిన అనంతరం సోనియా గాంధీ మీడియాతో మాట్లాడారు. ప్రసంగం చివరకు వచ్చేసరికి రాష్ట్రపతి బాగా అలసిపోయారని, ఆమె మాట్లాడలేకపోయారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను భాజపా తప్పుబట్టింది. ఈ క్రమంలోనే సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చింది.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నిరసన సభలో తుమ్మల

**ఖమ్మం, 3 (తెలుగు - వెలుగు):** తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపులో అన్యాయం జరిగిందని కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. స్థానిక జడ్పీ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. భాజపా పాలిత రాష్ట్రాల్లో మాత్రమే నిధులు కేటాయించారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను విస్మరించారని ఆరోపించారు. రాష్ట్ర విభజన చట్టంలో కల్పించిన అంశాలు కేంద్రం ఏమాత్రం అవకాశం ఇవ్వలేదని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామను జాతీయ ప్రాజెక్ట్‌గా ప్రకటించాలని, బయ్యారం ఉక్కు పరిశ్రమకు అనుమతులు ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. రాజకీయ అవసరాలు తీర్చే రాష్ట్రాలకే కాకుండా అన్ని ప్రాంతాలకు బ్జడెట్‌లో ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు పాల్గొన్నారు.



## చింత సాయి జన్మదిన వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ జన్మదిన సందర్భంగా 6వ వార్డు ఇన్చార్జి నాగుల విజయ్ కుమార్, 19వ వార్డు ఇన్చార్జి బరాడి శివ చింత సాయినాథ్ కు పూలమాలవేసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. నాగుల విజయకుమార్, బరాడి శివ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి వచ్చినట్లయితే రాష్ట్ర రాజకీయాల్లో మరియు దేశ రాజకీయాల్లో మలుపు తిప్పవచ్చు అన్నారు.

## జగిత్యాలకు విచ్చేసిన ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి



**తెలుగు వెలుగు. జగిత్యాల ఆర్సి:** నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్- మెదక్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు అడువాల లక్ష్మణ్, బాల ముకుందం, దుమాల రాజ్ కుమార్,బోనగిరి నారాయణ, ప్రభాత్ సింగ్ ఠాగూర్,మతీన్, పోతునుక మహేష్,రామకృష్ణ రెడ్డి, తొలిప్రేమ శ్రీనివాస్,రంగు మహేష్, యం ఏ ఆరిఫ్,వంశీ బాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సాయి, చిట్ల మనోహర్,జంగిలి శశి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచశీల పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గంలో పరిధిలోని మూసాపేటలోని పంచశీల స్కూల్లో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. సుమారు 25 మంది చిన్నారులు అక్షరభ్యాసం చేయించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా బాబురావు నియామకం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రగతి నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షునిగా బాబూరావు విజయం సాధించారు. ఈ సందర్భంగా బాబురావుని బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రామాంజనేయులు, అమరేందర్ రెడ్డి, ప్రేమ్, అవినాష్, లోకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సెవెన్ హిల్స్ శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 20వ వార్షికోత్సవ వేడుకలు...

● పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను సమర్పించిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లోని సెవెన్ హిల్స్ కాలనీ లో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల 20వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ పట్టు వస్త్రాలు, తలంబ్రాలను కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, దేవాలయం ఈవో సత్యనారాయణ భక్తులతో కలిసి స్వామి వారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని, వెంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండలని, స్వామి వారి కృపా ప్రజలందరి పై ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు సీనియర్ నాయకులు కె ఆర్ కె రాజు, ఎర్రగుంట్ల శ్రీనివాస్ యాదవ్, పోతుల రాజేందర్రా,శ్రీహరి, పద్మ, సాంబశివరెడ్డి, అప్పిరెడ్డి, కిరణ్ కుమార్, కడియాల శివ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్మశాన వాటికలు, పార్కుల అభివృద్ధి కొరకు పనులు ప్రారంభించాం...

● కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధిని కూడా ఆపేసి ఒక్క అడుగు కూడా ముందుకు పడకుండా చేస్తున్నారు... ● అయినా కూడా ప్రజలకు మౌలిక సదుపాయాలకి ఇబ్బంది లేకుండా చూసుకుంటానని ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్ పనులు పూర్తి చేస్తాం...

● కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కేపిహెచ్బి డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మరియు స్మశాన వాటికలను సోమవారం పరిశీలించారు. ముందుగా ఎన్ఆర్ఎస్ఏ కాలనీలో పార్కును పరిశీలించి వాలీబాల్ కోర్టుగా అభివృద్ధి చేయాలని సూచించారు. అనంతరం భగత్ సింగ్ నగర్, ఎన్.ఆర్.ఎస్.ఎ కాలనీ లింక్ రోడ్డు అభివృద్ధి పరచాలని ఆదేశాలు జారీ చేశారు. డైమండ్ ఎస్టేట్స్ లోని ఓపెన్ ప్లేస్ ఫ్లోరింగ్ పూర్తి చేసి దానీ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టి బోర్వెల్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం 7వ ఫేస్ లోని హిందూ, ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికలను పరిశీలించారు. ఇందులో భాగంగా ముస్లిం స్మశాన వాటికలో ముఖ ద్వార నిర్మాణం చేసి మౌలిక సదుపాయాలుకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. అలాగే హిందూ క్రిస్టియన్ గ్రేవియర్డ్ లలో కాంపౌండ్ వాల్ మరియు టాయ్లెట్ లు ఏర్పాటు చేయాలని పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్మశాన వాటికలు, పార్కుల అభివృద్ధి కొరకు పనులు ప్రారంభించామని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధిని కూడా ఆపేసి ఒక్క అడుగు కూడా ముందుకు పడకుండా చేస్తున్నారని అయినా కూడా ప్రజలకు మౌలిక సదుపాయాలకి ఇబ్బంది లేకుండా చూసుకుంటానని ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి నాయకులు సాయి బాబు చౌదరి,వెంకట రెడ్డి,పవన్,రాజేష్ రాయ్,పాతూరి గోపి,ప్రతాప్, పి ఎల్. ప్రసాద్,పంచ గంగేశ్వర్,సూర్య నారాయణ,మహిళా నాయకులు భవాని,భారతి, చంద్రకాంతమ్మ, యునస్, అధికారులు డి ఈ శంకర్, ఏఈ సాయి ప్రసాద్, వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి: డి.ఈ.వో కే రాము



**తెలుగు వెలుగు ప్రతినిధి, జగిత్యాల జిల్లా:** ఈ రోజు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 10వ తరగతి ప్రతిభ పరీక్ష పత్రాలను స్థానిక జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ కె రాము గారు చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వారి సిలబస్ పై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్షలు నిర్వహించే aisf నాయకత్వాన్ని ముందుగా అభినందిస్తూన్నాము విద్యార్థి ఉద్యమాలే కాకుండా విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి Aisf చేస్తున్న కృషిని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఇట్టి పరీక్షలు వ్రాసేఅవకాశాన్ని విద్యార్థులకు కల్పించే విధంగా తోడ్పడాలని కోరారు వీటి వల్ల విద్యార్థులు భవిష్యత్ లో పోటీ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలి మల్టిపుల్ ప్రశ్నలు ఏ విధంగా ఉంటాయి బాబ్లింగ్ చేసే విధానం టీఎస్ ఆర్జెసి, పాలీసెట్ లాంటి పరీక్షలు రాసే విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని భవిష్యత్తులో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ప్రోత్సహించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సమీర్ అక్రమ్ కౌన్సిల్ నాయకులు ప్రణయ్, ఆసిఫ్ రాజేందర్ కోరుట్ల పట్టణ కన్వీనర్ ఘని షోయబ్ అనాస్ మారుతీ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో 100శాతం విద్యార్థులు ఉత్తీర్ణతా సాధించాలి

● రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

● సరస్వతీదేవికి ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** సరస్వతీ దేవి ఆశీస్సులతో జగిత్యాల జిల్లాలో పది, ఇంటర్, డిగ్రీ తదితర పరీక్షలు రాసే విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతా సాధించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.వసంత పంచమిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల పట్టణంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో కొలువై ఉన్న మహా సరస్వతి దేవికి సోమవారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చు మహా సరస్వతి దేవి స్థానికంగా కొలువై ఉండడం జగిత్యాల జిల్లా ప్రజల అదృష్టమన్నారు.పూజా కార్యక్రమాలు గతంలో వైభవంగా నిర్వహించుకున్న విధానమును ప్రశంసిస్తూ రాబోవు కాలంలో ఈ ప్రాంత విద్యార్థులంతా మంచి ఉత్తీర్ణతను పొంది ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనిఅమ్మవారిని కోరుకున్నానని తెలిపారు.ఆలయ పూజారి విప్ లక్ష్మణ్ కుమార్ గోత్ర నామాధులతో అర్చన చేసి ఆశీర్వధించారు.మహాసరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచామృతాభిషేకము చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాలజిల్లా జిల్లా ఆర్ టి ఎ సభ్యులు కమటాల శ్రీనివాస్, ఆలయ నిర్వహకులు మారకైలాసం, కాసం మధు, మంత్రి శ్రీనివాస్, చెట్ల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పరిశీలానాంతరం గ్రామ స్వరాజ్ పోర్టర్లు అప్లోడ్: ఎం ఎస్ ఎన్ రెడ్డి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు 2025-26 ఏడాదికి అంచనా బడ్జెట్ పెదపూడి మండలం కరకుదురు గ్రామపంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శి భోగరాజు ప్రసన్న ఆంజనేయులు జిల్లాలోనే మొదటిగా తయారు చేసి మండల పంచాయతీ విస్తరణ అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి, పరిపాలన అధికారి మద్దూరి శ్రీనివాస్ కి జిపిడిపి ఫైల్ అందజేశారు. మొదటి గ్రామ సభలో ఆదా యం ఖర్చులు బేరీజు వేసుకుని ముఖ్యమైన పనులకు ఏ బి సి అనే వర్గీకరణ ద్వారా ముఖ్యమైన, తప్పనిసరి, అవసరమైన పనులుగా విభజించి, ఆమోదించడం జరుగుతుందని తదుపరి గ్రామపంచాయతీలో కార్యదర్శి ఆధ్వర్యంలో ఫ్రంట్ లైన్ వర్కర్స్ ని నియమించడం జరుగుతుందని తెలిపారు.తొమ్మిది థీమ్స్ లో ఒక దానిని తప్పని సరిగా సెలెక్ట్ చేసుకుని ఆయా థీమ్ కు సంబంధించిన పనులు చేపట్టి గ్రామాభివృద్ధి చేపట్టాలని గ్రామ సభలో ఆమోదించిన ప్రతిని స్ర్కూట్ ని చేసుకుని రెండవ ఫైనల్ గ్రామ సభలో ఆమోదించి మండలానికి సమర్పించిన తర్వాత ఎంపీడీవో, ఈ ఓ పి ఆర్ డి, ఏఈ పి ఆర్, ఏ ఈ ఆర్ డబ్ల్యూ ఎస్, ఏ పీ ఓ ఎన్ఆర్ఈజీఎస్లు పరిశీలించి సంత కం చేసిన తదుపరి గ్రామ స్వరాజ్ పోర్టర్లు అప్లోడ్ చేస్తారని ఇఒపిఆర్డి ఎమ్ ఎస్ ఎన్ రెడ్డి తెలిపారు.

## ప్రజా పాలన అంటూ ప్రజలను వేధిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేటర్ రోజా దేవి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన అని చెప్పి ప్రజలను వేధించే పాలన చేస్తుందని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు ఆరోపిం చారు.శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్లో ఇందిరమ్మ ఇండ్లు సర్వేలో భాగంగా వార్డ్ ఆఫీసులో ప్రజా పాలనలో అప్లై చేసుకున్న సర్వే లిస్టులో రానివారికి, మరియు కొత్త దరఖాస్తుల స్వీకరణ పనులను సోమవారం కార్పొరేటర్ రోజా దేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ప్రజాపాలన 6 గ్యారంటీల దరఖాస్తులు స్వీకరించి అందులో 40% మాత్రమే ఎంట్రీలు చేశారని ఎంట్రీలు అయిన వాటిలో కూడా కేవలం ఒక్క పథకం మాత్రమే అందుకుంటున్న ప్రజలు ఎంతోమంది ఉన్నారని అన్నారు. కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తున్నప్పటికీ కేవలం ఇందిరమ్మ ఇండ్లకు మాత్రమే స్వీకరించడం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏవైతే ఆరు గ్యారంటీలు అని చెప్తున్నారు వాటికి కూడా స్వీకరించాలని చెప్పారు. ఇప్పటివరకు చేసిన ఇందిరమ్మ ఇండ్లు సర్వే కేవలం వెరిఫికేషన్ మాత్రమే కాబట్టి వారికి ఇండ్లు ఎప్పటి వరకు ఇస్తారు, ఎక్కడ ఇస్తారు ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు. కొత్త రేషన్ కార్డుల నిరంతర ప్రక్రియని దరఖాస్తుల స్వీకరించట్లేదు ఎప్పుడు స్వీకరిస్తారన్నది స్పష్టత ఇవ్వాలనీ ఇలా ప్రజలను మభ్యపెట్టి వారిని వార్డ్ ఆఫీసుల చుట్టూ తిప్పుతూ ప్రజలను ఇబ్బంది పెడుతూ ఇంకా ఎన్ని రోజులు కాలం గడుపుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గారెంటీలు అమలు చేయకపోతే ప్రజల తరఫున అమలు చేసే వరకు పోరాడుతామని రోజా దేవి అన్నారు.



# సంగారెడ్డి సెంట్రల్ జైలు కంది నందు జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి ఆకస్మికంగా సందర్శన





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారి సుచనలతో జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి శ్రీ.బి.రమేష్ గారు సెంట్రల్ జైలు కంది నందు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది.ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్ల్లా, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్ల్లా క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ గారికి తెలియజేసారు. మరియు వారికీ ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. మరియు ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్దే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది.ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ గారు , జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం: మేయర్ గద్వాల విజయలక్ష్మి.

● ప్రజా సమస్యల పై స్పందించిన గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ .గద్వాల్ విజయలక్ష్మి





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి, శేరిలింగంపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం , కాంగ్రెస్ నాయకులపై.. నమ్మకంతో శేరిలింగంపల్లి నియోజక వర్గంలో అనేక కాలనీ , బస్తి అసోసియేషన్ సభ్యులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా దోమలు విపరీతంగా విలయతాండవం చేస్తున్నాయని దోమకాటుకు చిన్నారులు ఆసుపత్రుల పాలవుతున్నారని గోడును విన్నవించుకుంటున్నారు. అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని మంజీర రోడ్డు పరిశీలించిన నగర్ మేయర్ .గద్వాల్ విజయలక్ష్మి ,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్/శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ .పూజిత గౌడ్ ,జోనల్ కమీషనర్ .ఉపేందర్ రెడ్డి ,డిప్యూటీ కమిషనర్ శ్రీ.మోహన్ రెడ్డి ,ఇతర అధికారుల తో కలసి పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీకి జీ.హెచ్.ఎం.సి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై పక్క ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని,హాఫీజ్ పెట్/మాదాపూర్ డివిజన్ పరిధిలో పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిత్యం రద్దీగా ఉండే మంజీర రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని,ఇప్పటికే వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఇప్పటికైనా స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని నగర్ మేయర్ని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,ప్రజలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో వసంత పంచమి వేడుకలు

**కొడిమ్యాల:ఫిబ్రవరి3(తెలుగు వెలుగు).**కొడిమ్యాల మండల కేంద్రంలోనీ స్వయంభూ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో."వసంత పంచమి"వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సరస్వతి మాత పుట్టినరోజు పర్వదినాన్ని పురస్కరించుకొని బాలబాలికలకు "అక్షరాభ్యాసం" మరియు చిన్నారులకు "అన్నప్రాసన"వంటి కార్యక్రమాలు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ నిర్వహించడం జరిగింది.ఇట్టి పూజా కార్యక్రమంలో కొడిమ్యాల మరియు వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని ధర్శించుకొని అక్షరాభ్యాసం పూజలో పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం పై అధికారులు దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

● ప్రజావాణికి 63 దరఖాస్తులు







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధప్రాంతాల నుండి ప్రజలు 63 దరఖాస్తులనుఅధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంపైఅధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు మళ్లీ మళ్లీ వస్తున్నాయని అలా రాకుండా అధికారులు వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడికక్కడే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులకు ఆయా శాఖల వారీగా పంపించనున్నట్లు తెలిపారు. వాటిని సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో రెవెన్యూ శాఖ 28, పౌర సరఫరాల శాఖ 3, మార్క్ ఫెడ్ 1, సర్వే ల్యాండ్ రికార్డ్ 6, పంచాయితీ , పి టి విభాగం 2, పంచాయతీరాజ్ 4, డి.ఆర్.డి ఓ 4, పీ.డి మెప్మా 1, మున్సిపల్ విభాగం 3, మొత్తం వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 5, విద్యాశాఖ 1, పశువు వైద్య శాఖ 1, వైద్య , ఆరోగ్యశాఖ 1, పోలీస్ శాఖ 1, రవాణా శాఖ , రెగ్యులేటరీ శాఖలు 2, మొత్తం 63 దరఖాస్తులు అందాయని తెలిపారు. అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి, డి ఆర్ ఓ, పద్మజ రాణి, ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో పతకాలు సాధించిన పోలీస్ అధికారులకు సన్మానించిన జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 తెలుగు వెలుగు** :జనవరి 28 నుండి ఫిబ్రవరి 01 వరకు కరీంనగర్ లో జరిగిన 3వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పొర్ట్స్, గేమ్స్ మీట్ లో జిల్లా పోలీస్ అధికారులు 7 పతకాలు సాధించడం జరిగింది.ఇట్టి అధికారులను జిల్లా ఎస్పీ కె .నారాయణ రెడ్డి,సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యలయం లో అభినంధించడం జరిగింది. ఇట్టి సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా నుండి 7 పతకాలు సాధించడం చాలా సంతోషకరంగా ఉంది. ముందు ముందు వచ్చే పోటీలలో జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున మరిన్ని పతకాలు సాధించాలి అని లక్ష్యం గా పెట్టుకోవాలని, విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ గేమ్స్ , స్పొర్ట్స్ లలో నిత్యం పాల్గొనేటట్లు అలవాటు చేసుకోవాలని, గేమ్స్ ,స్పొర్ట్స్ వలన పోలీసులకు మోటివేషన్ తో పాటు, నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతుంది అని, క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారో ముఖ్యమని అన్నారు. అబ్దుల్ మన్సూర్ కనోయింగ్ లో వెండి పతకం, కె.స్వాతి హైజంప్ లో వెండి పతకం, టి.ప్రకాష్ బాక్సింగ్ లో కాంస్య పతకం, ఏ.శివ దర్శన్ హై జంప్ లో కాంస్య పతకం, ఎన్ శ్రీను,జి.శ్రీనివాస్ లు టైక్వండో లో కాంస్య పతకం, రవీందర్ స్విమ్మింగ్ లో కాంస్య పతకం సాధించడం జరిగింది. జిల్లా అధికారులు రెండు వెండి 5 కాంస్య పతకాలు మొత్తం 7 పతకాలు సాధించడం జరిగింది. ఇట్టి అధికారులకు జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో జిల్లా వికారాబాద్ ఏఆర్ డిఎస్పి వీరేశ్, ఆర్ఐ లు అంజాత్ పాషా, డేవిడ్,ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, పతకాలు సాధించిన పోలీస్ అధికారులు ఏ.శివ దర్శన్, అబ్దుల్ మన్సూర్, స్వాతి, ప్రకాష్, ఎన్.శ్రీను, రవీందర్, జి.శ్రీనివాస్ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పెండింగ్ బిల్లుల కోసం ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్న మాజీ సర్పంచులు..!

● మాజీ సర్పంచ్ తలారి అజయ్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 తెలుగు వెలుగు:**నవాబుపేట్ మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్ ఆఫ్ పంచాయత్ రాజ్ లేనందున మోమిన్పేట్ పంచాయత్ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రణీత్ ను ఇంచార్జీ గా వేయడం జరిగింది. కానీ నవాబుపేట్ మండలం 32 గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులను ప్రణీత్ ఎంబి రికార్డు చెయ్యకుండా, నేను అక్కడ ఉంటే అక్కడికి వచ్చి ఎంబి మరియు తీర్మానం తీసుకొని రావాలి అంటున్నారు. ఆయన మండలానికి అప్పుడు వస్తాడు అని అడుగుతే సమాధానం ఇవ్వడం లేరు. ఎంపిడిఓ అనురాధ కూడా ఏం చెప్పడం లేరు. గ్రామాలలో సర్పంచ్ గా ఉన్నప్పుడు అప్పులు చేసి మరి పని చేసినా 3,4 ఏండ్లు గడిచినప్పటికీ అధికారులు ఎంబి లు రాయకుండా, బిల్లులు రాకపోవడంతో, ఎటు పోవాలో అర్థం కాక, పెండింగ్ బిల్లుల గురించి మనస్థాపానికి గురై ఎంపిడీఓ ఆఫీస్ చుట్టూ, పంచాయత్ రాజ్ ఆఫీసర్ కోసం తిరుగుతున్నారు. కానీ ఒక్కరోజు కూడా ఆ అధికారి కార్యాలయానికి రావడం లేదు.

# ది నెస్ట్-వృద్ధ ఆశ్రమమును పరిశీలించిన సంగారెడ్డి ఆర్డిఓ







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన ది నెక్స్ట్ వృద్ధాశ్రమాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాల మేరకు సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి సోమవారం సందర్శించారు. దీనెస్ట్-వృద్ధ ఆశ్రమం పర్యవేక్షించారు. ఆశ్రమంలో గల వృద్ధులతో ముఖ ముఖి సమావేశం నిర్వహించి ఆశ్రమంలోని వృద్ధుల యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు.ఆశ్రమం నిర్వహణలో ఏదయినా ఇబ్బందులు ఉంటే తెలియ చెయ్యాల్సింది గా నిర్వాహకులకు సూచించారు . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కూమరి , అమీన్ పూర్ తహసీల్దార్ రాధా , ఆశ్రమ నిర్వాహకులు యం అరుణ, వంశీ కృష్ణ, మండల గిర్ద వార్లు పాల్గొన్నారు.

# బాలపెల్లి అంగన్వాడిలో అక్షరాభ్యాసం



**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని బాల పెల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా గ్రామ ఆలయ పూజారిచే అంగన్వాడి పిల్లలకి అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుప్రియ, హెల్త్ సిబ్బంది ఏఎన్ఎం,విజయలక్ష్మి, శశాంక్,అంగన్వాడీ టీచర్స్ కవిత,జమున,ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయ అభివృద్ధి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**కొడిమ్యాల, ఫిబ్రవరి3(తెలుగు వెలుగు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని వడ్రంగి వీధిలో గల పురాతన హనుమాన్ దేవాలయమునకు ఆలయ అభివృద్ధి కమిటీని పూజారి కంచర్ల గంగాచారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడి గా కంచర్ల రాజమురళి,గౌరవ అధ్యక్షుడు అంకం జనార్ధన్, ఉపాధ్యక్షుడు ఒడ్నాల గంగమల్లయ్య,ప్రధాన కార్యదర్శి కొండూరి సురేష్,సహాయ కార్యదర్శి బల్ల చిన్న అంజయ్య, కోశాధికారి కంచర్ల రామస్వామి, సలహాదారులు కార్యవర్గ సభ్యులు గా జగిడి దేవరెడ్డి,చింత రవి, కంచర్ల బ్రహ్మాచారి,ఉదారం వెంకటస్వామి,బైరి ప్రశాంత్, కొత్తూరి స్వామి వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పూజారి గంగాచారి తెలిపారు. ఈ సందర్భంగా మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఈ అవకాశాన్ని అదృష్టంగా భావిస్తూ ఈ పురాతన ఆంజనేయ స్వామి ఆలయమును భగవంతుని సేవగా భావించి అభివృద్ధి చేస్తామని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి



**కొడిమ్యాల:ఫిబ్రవరి 3(తెలుగు వెలుగు):** చదువులమ్మ ఒడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ ధ్యాన పీఠంలో వసంత పంచమిని పురస్కరించుకొని సోమవారం రోజున ఉదయం ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహిచారు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు 1983-84 పదవ తరగతి పూర్వ విద్యార్థులు అందజేశారు.అలాగే చిన్నారులకు అక్షర అభ్యాస కార్యక్రమం నిర్వహించారు.గత 5 సంవత్సరాలుగా శ్రీ సరస్వతీ ధ్యాన పీఠంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.రవినందన్ రావు తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 03:** నారాయణఖేడ్ మండల పరిధిలోని నమ్లిమేట్ గ్రామానికి చెందిన బెల్లురి రాజు గారి కుమారుని యొక్క వివాహ వేడుకల్లో పాల్గొనీ వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు రమేష్ చౌహాన్, పండరి రెడ్డి ముంతాజ్ సెట్ మాజీ ఎంపిటిసిలు, నర్శింహ రెడ్డి, పండరి,నవాజ్, తదితరులు పాల్గొన్నారు

# సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఫిబ్రవరి 03:** వసంత పంచమి సందర్భంగా రాఘవాపూర్ లోని సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రాయికోడ్ మండల పరిధిలోని రాఘవాపూర్ లో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం లో సోమవారం రోజున వసంత పంచమి సందర్భంగా రాఘవాపూర్ లోని సరస్వతి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే శ్రీ కాశీనాథ్ బాబా గారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది

# 'ఫీజు పోరు' మార్చి 12కు వాయిదా: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** విద్యార్థులకు వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరుతూ ఈనెల 5న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమాన్ని మార్చి 12వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు తాడేపల్లి నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని మెజారిటీ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని,ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, మా 'ఫీజు పోరు' కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరినా ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి స్పందన రాలేదని ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో ఆ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత మార్చి 12వ తేదీన 'ఫీజు పోరు' నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.



# వేయి గొంతులు – లక్ష డప్పులు మహా ప్రదర్శన వాల్ పోస్టర్ - కరపత్రాలను విడుదల

- తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్,మాదిగ విద్యార్థి సంఘం సంగారెడ్డి జిల్లా నాయకులు జమ్మి జాన్ మాదిగ





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఫిబ్రవరి 03:** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్ ఆధ్వర్యంలో తడ్కల్ అంబేద్కర్ విగ్రహం వద్ద వేయి గొంతులు - లక్ష డప్పుల భారీ మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వాల్ పోస్టర్, కరపత్రాలు, ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ మాట్లాడుతూ..ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వేయి గొంతులు - లక్ష డప్పులు విజయవంతం చేయాలని మన తడ్కల్ క్లస్టర్ నుండి అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మరియు కార్యవర్గం మాదిగ జాతి బిడ్డలు ఉప కులాలు,విద్యార్థులు ఉద్యోగులు, మేధావులు కార్మికులు కూలీలు ప్రతి ఒక్కరూ ప్రజాస్వామిక వాదాలు ప్రతి మనిషికో సంకన డప్పు వేసుకొని పెద్ద ఎత్తున అందరము కలిసి వెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య బాన్సువాడ సాయిలు, సహాయ కార్యదర్శి చిలుక గంగారం,డప్పుల అధ్యక్షులు ఎం యాదయ్య, ఉపాధ్యక్షులు మోజెస్ ప్రధాన కార్యదర్శిలు ఎల్.గంగారం, బాన్సువాడ గ్రామ సహాయ కార్యదర్శి జబ్బ నాని,ముర్కుంజాల్ గ్రామ ప్రధాన కార్యదర్శిలు మేత్రి రాజు,ఘణపూర్ గ్రామ సహకార దర్శి ప్రధాన కార్యదర్శి మేత్రి సాయిలు,చాప్ట బి గ్రామ ప్రధాన కార్యదర్శులు రాజు,ఉపాధ్యక్షులు శ్రీకాంత్, గాంధీనగర్ గ్రామ సహాయ కార్యదర్శి సాయిలు,గాజులపాడు, మొగులయ్య,చిలుక చిన్న గంగారం,ఎర్రోళ్ల యాదయ్య, పర్వయ్య, సాయిలు,ఎర్రోళ్ల యోహాన్,లింగోల యోహాన్, తుకారం,నాగేష్, జబ్బ సాయికుమార్,సాయిలు, ఎర్రోళ్ల సాయిలు,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు అధికారులతో ప్రజావాణి కార్యక్రమం

- అందుబాటులో లేని మిగతా శాఖల అధికారులు...?
- ప్రజా సమస్యల పైన అధికారుల నిర్లక్ష్యం...?






**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 3 తెలుగు వెలుగు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వికారాబాద్ ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం అన్ని శాఖల అధికారులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయవలసి ఉండగా సోమవారం మాత్రం మధ్యాహ్నం 12 గంటల వరకు ఇద్దరు అధికారులు ఉండటం ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు ఎందుకు ఈ నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించవలసిన అధికారులు సమయానుకూలంగా రాకపోవడంతో పాటు మండల కేంద్రంలో ఇవ్వవలసిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇవ్వడం జరుగుతుందని ప్రజలు ఆరోపించారు. మండల కేంద్రంలో అన్ని శాఖల అధికారులు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనవలసి ఉండగా ఈ సోమవారం మాత్రం ఇద్దరు అధికారులు వికారాబాద్ మండల ఏపీఓ శ్రీనివాస్, అంగన్వాడి సూపర్వైజర్ నరసమ్మ ఉండటం ఎంత వరకు సరి అయిందో అధికారులు ఆలోచించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని అధికారులు ఈ నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారో, అన్ని శాఖల అధికారులు ఎందుకు పాల్గొనలేకపోతున్నారో సంబంధిత అధికారులు ఆలోచించాలని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై మండల అధికారులు ప్రజలలో అవగాహన కల్పించి కలెక్టర్ కార్యాలయానికి కాకుండా మండల కేంద్రంలోని వారి సమస్యలు పరిష్కరించుకునే విధంగా అన్ని శాఖ అధికారి అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరారు.

# తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు తేలేని బీజేపీ 8 మంది ఎంపీలు రాజీనామా చేయాలి

- పి.మల్లేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 తెలుగు వెలుగు:**కేంద్ర బీజేపీ ప్రభుత్వం పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు తమిళనాడు పంజాబ్ కేరళ డిల్లి లాంటి రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపుల్లో పక్షపాతం చూశారు.బీజేపీ పాలిత రాష్ట్రాలకు వారికి అనుకూలమైన ఎన్డీఏ కూటమి రాష్ట్రాలకు నీదులు కేటాయించారు.తెలంగాణ లో బీజేపీ ఎంపీ లు 8 మంది వున్నారు వాళ్లకు మాత్రము తెలంగాణలో ఓట్లు వేసిన ప్రజలకు ఏమి సమాధానం చెప్పారు విపరీతమైన జిఎస్టి పెంచినారు పేధలు అనుభవిస్తున్న వస్తువులపైన జిఎస్టి పెంచినరు ఉద.ఓం బత్తిల పైన పాలు పెరుగు మెడిసిన్.లాంటి ఇతర వస్తువుల పైన పెంచారు.పెద్ద పెద్ద వ్యాపా రస్తులకు మాత్రం ఎంత అనుకూలం .అనేది అర్థం అయింది .దేశంలో 140.కోట్ల జనాభా వుంటే 4 కోట్ల మంది కి మాత్రమే అనుకూలమైన బడ్జెట్ అనేది కండ్లకు కనొస్తుంది ఇది ప్రశ్నిస్తున్న వారి పైన కేసులు పెడ్తున్నాడు.దేశంలో కుల మత రాజకీయాలకు ప్రోత్సహిస్తున్నారు ఈ బడ్జెట్ పైన ప్రజలు ఆలోచించాలని ఆయన తెలియజేశారు.

# ఆక్రమణ స్థలంలో అక్రమ కట్టడాలపై నోటీసు జారీ



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి పంచాయతీ పరిధిలోని శివారు కొత్తూరు కాలనీలో ప్రభుత్వ స్థలం ఆక్రమించి అక్రమ కట్టడాలు(ఆలయ నిర్మాణం) చేపట్టిన కొత్తూరు కి చెందిన సత్తి గంగిరెడ్డి కి గ్రామ పంచాయతీ,గ్రామ రెవెన్యూ సిబ్బంది పనులు నిలిపి వేయాలని నోటీసు జారీ చేశారు.సోమవారం గ్రామ, రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వేనెం 411 రు గల భూమిలో ప్రభుత్వం ఇళ్ళ స్థలాలకు కేటాయించిన భూమిలో ప్లాట్ నెం 1524,1525 ప్లాట్లకు చేరుకుని ఉన్న 98 చదరపు మీటర్ల ప్రభుత్వ భూమి ఆక్రమించి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి శేషారెడ్డి వీధికి చేర్చి ఆలయ నిర్మాణం చేయుచున్నారంటూ గంగిరెడ్డి కి పంపిన నోటీసులో పేర్కొన్నారు. ఆ స్థలం పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం పంపిణీ చేయడం జరిగిందని సదరు స్థలంలో గుడి నిర్మాణానికి అనుమతి పొందిన పత్రాలు మీ వద్ద ఉన్నట్లయితే కార్యాలయంలో సమర్పించాలని కోరితే మా వద్ద ఎటువంటి నిర్మాణ అనుమతి పత్రాలు లేవని తెలియజేయడం జరిగిందని నోటీసులో పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ తయారుచేసిన మ్యాప్ లో పేదలకు నివేశన స్థలం కొరకు పంపిణీ చేసినట్టు నోటీసులో తెలిపారు. సదరు ప్రభుత్వ స్థలంలో అనధికారికంగా మీ పేరుతో నిర్మిస్తున్న కట్టడాలను వెంటనే నిలిపివేయాలని అనుమతులు లేకుండా ఏ విధమైన కార్యక్రమాలు చేసిన తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నోటీసులో హెచ్చరించారు.

# వసంత పంచమి సందర్భంగా జ్ఞానవికాస్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఫిబ్రవరి 03:** వసంత పంచమి సందర్భంగా కంగ్టిలోని జ్ఞాన వికాస్ పాఠశాలలో సోమవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. విద్యా దేవత సరస్వతి దేవిని పూజించి, చిన్నారులకు తొలి అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ, "అక్షరాభ్యాసం విద్యాబుద్ధులకు తొలి అడుగు. పిల్లల భవిష్యత్‌కు ఇది శుభసంకేతం" అని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు వెలుగొందాలని ప్రార్థిస్తూ, పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం చేసిన పాఠశాల సిబ్బందికి, పాల్గొన్న తల్లిదండ్రులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కంగ్టిలోని జ్ఞాన వికాస్ పాఠశాలలో సోమవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. విద్యా దేవత సరస్వతి దేవిని పూజించి, చిన్నారులకు తొలి అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ, "అక్షరాభ్యాసం విద్యాబుద్ధులకు తొలి అడుగు. పిల్లల భవిష్యత్‌కు ఇది శుభసంకేతం" అని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు వెలుగొందాలని ప్రార్థిస్తూ, పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం చేసిన పాఠశాల సిబ్బందికి, పాల్గొన్న తల్లిదండ్రులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను సమర్పించాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 తెలుగు వెలుగు :**సోమవారం ప్రజావాణిలో భాగంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల్లో భాగంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న టైపిస్టు, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల భర్తీకి సంబందించి వివరాలను రోస్టర్ పాయింట్ వారీగా ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో 106 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో కారుణ్య నియామకాలు, ఆపద్బంధువు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్, రైతు భరోసా, రుణ మాఫీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు, వ్యవసాయ , పశు సంవర్ధక శాఖ లకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని కలెక్టర్ అధికారుల సూచించారు.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్డిఓ వాసు చంద్ర లు ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు.



# ప్రైవేట్ లెక్షరర్లపై వివక్షకు నిరసనగా వినతిపత్రం అందజేసిన టిజిపిఎల్ఏ




**హన్మకొండ, ఫిబ్రవరి 3 (తెలుగు – వెలుగు):** ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో, స్పాట్ వాల్యుయేషన్ లో ప్రైవేటు అధ్యాపకులకు విధులు కేటాయింపు లో వివక్ష ను నిరసిస్తూ సోమవారం హన్మకొండ, వరంగల్ ఇంటర్మీడియట్ జిల్లా అధికారులకు తెలంగాణ ప్రైవేట్ లెక్షరర్ల అసోసియేషన్ (TGPLA) రాష్ట్ర అధ్యక్షుడు పులి. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. సర్వీస్ ఆధారంగా ప్రాక్టికల్, ఇంటర్ ఎగ్జామ్ డ్యూటీస్ ని కేటాయించడం గురించి ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్నటు వంటి ప్రతి అధ్యాపకునికి ప్రాక్టికల్ ఇంటర్ ఎగ్జామినేషన్ డ్యూటీలలో ప్రభుత్వ ,కాంట్రాక్ట్ అధ్యాపకులకు సమానంగా డ్యూటీలు కేటాయించాలని , ప్రవేట్ కాలేజీలలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగస్తులకి ఇంటర్ బోర్డు ద్వారా ఐడెంటి కార్డు అందజేయాలి మరియు వారి సర్వీసుని పరిగణలోకి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. గత సంవత్సరం పేపర్ వాల్యుయేషన్ చేసిన రెమ్యూనరేషన్ ఇంకా కొంతమందికి రాలేదు కావున అది వెంటనే చెల్లించాలి ఇంటర్ ఎగ్జామినేషన్ డ్యూటీస్ లో ప్రభుత్వ ,కాంట్రాక్ట్ అధ్యాపకులకు సమానంగా సీఈలు/ఏఈలు వారి సర్వీస్ ఆధారంగా కేటాయించాలి ప్రతి అధ్యాపకునికి రూ.10 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. ఈ సమస్యలను వెంటనే నెరవేర్చనట్లయితే మార్చిలో నిర్వహించబోయే ఇంటర్ పేపర్ వాల్యుయేషన్ క్యాంపును ప్రైవేట్ అధ్యాపకులు బహిష్కరించవలసి వస్తుందని హెచ్చరిక చేయడం జరుగుతుంది అని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పేట శ్రీనివాసులు, సిరంగి సుమన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ మనోరంజన్ రెడ్డి ,హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సూర. రాజేందర్, ముత్యాల యుగంధర్,బొజ్జం శ్రీనివాస్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మదనపల్లి రాజేందర్,ఎం బుచ్చిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి

- ప్రజావాణికి 71 దరఖాస్తులు
- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ,ఫిబ్రవరి 3 (తెలుగు – వెలుగు):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజావాణిలో ప్రజలు అందజేసిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం 71 దరఖాస్తులు అందజేశారని తెలిపారు.అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 71 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గణేష్, ఆర్డీవో నారాయణ, , డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈఓ విద్యాలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హన్మకొండ,వరంగల్, కాజీపేట ఏరియా ప్రజలకి విజ్ఞప్తి



**హనుమకొండ,ఫిబ్రవరి 3 (తెలుగు – వెలుగు):** అభివృద్ధి పనుల లో భాగంగా హన్మకొండ లోని అలంకార్ సెంటర్ కి దగ్గర్లో ములుగు X రోడ్ నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే దారిలో డ్రైనేజీ వాటర్ పోవడం కోసం మెయిన్ రోడ్ పై డ్రైన్ నిర్మించవలసి వచ్చింది. రెండు వైపులా వచ్చే, వెళ్లే వాహనాలను ఒక వైపు నుంచి వెళ్లే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. కావున సోమవారం (3-2-2025) నుండి లారీలు, ఆర్టీసీ బస్సులు, రెడీమిక్స్ వాహనాలు, ట్రాక్టర్లు,మరియు ఇతర కమర్షియల్ వాహనాలను ములుగు X రోడ్డు నుండి వేయి స్తంభాల గుడి మీదుగా అనుమతించబడవు. కనుక ఇట్టి వాహనాలు అన్ని ములుగు X రోడ్డు నుండి పెద్దమ్మగడ్డ నుండి కేయూ జంక్షన్ వైపు ప్రయాణించాలి. అలాగే హన్మకొండ బస్టాండ్ , నక్కలగుట్ట, కాజీపేట వైపు వెళ్ళవలసిన టూవీలర్స్, ఆటోలు, కార్లు మొదలగు వాహనాలు అలంకార్ సెంటర్, కాపువాడ, బాలంజినేయ స్వామి దేవాలయం మీదుగా ప్రయాణించాలి. మరియు వేయి స్తంభాలు గుడి నుండి అలంకార్ సెంటర్ వరకు, అలంకార్ సెంటర్ నుండి బాలాంజినేయస్వామి దేవాలయం వరకు రోడ్ కి రెండు వైపులా ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేయరాదు. మరియు రిపేరింగ్ వాహనాలను రోడ్ పై రిపేర్ చేయరాదు. ఈ మార్గంలో ఇతర తోపుడు బండ్లు కూడా అనుమతించబడవని, కావున ఈ మార్గంలో ప్రయాణించే వారు ఇతర రోడ్లలో ప్రయాణించి తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ వాహనదారులకు సూచించారు.

# ప్రతిభ వున్న క్రీడాకారులను ప్రోత్సహిస్తాము

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**హనుమకొండ, ఫిబ్రవరి 3 (తెలుగు – వెలుగు):** క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ క్రీడాకారులకు సూచించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ముగిసిన రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ మీట్‌లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన అభినందన సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హజరయి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ వ్యక్తిగతంగా కలిసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ముందుగా రాష్ట్ర స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ.. పూర్తి స్థాయిలో క్రీడలకు సమయాన్ని కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహాయ సహకారాలను అందజేయడం జరుగుతుందని. ముఖ్యంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభ కబరుస్తారని సిపి ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, ఏసిపిలు నాగయ్య, పార్ధసారధి, సురేంద్ర, మధుసూధన్, అనంతయ్య, ఆర్. చంద్రశేఖర్, శ్రీనివాస్,శ్రీధర్ పాల్గోన్నారు.



# వసంత పంచమి వేడుకలు

**మల్లంపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 3 (తెలుగు – వెలుగు):** ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని భవాని హై స్కూల్ నందు వసంత పంచమి వేడుకలు కరస్పాండెంట్ కె. సుజాత శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం మరియు సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే విద్యా సంవత్సరం నూతనంగా విద్య అభ్యసినాన్ని ప్రారంభించబోతున్న చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించబడినది. అలాగే పిల్లలచే సంస్కృత కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న హాలో మాదిగ చలో హైదరాబాద్..



**రేగొండ, ఫిబ్రవరి 3 (తెలుగు – వెలుగు):** రేగొండ మండల కేంద్రంలో ఈరోజు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రమేష్. చిలువేరు సంపత్ ఆధ్వర్యంలో లక్ష డప్పులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. మైస రమేష్ మాట్లాడుతూ. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం వర్గీకరణ జరగాలని రాలిలో అందరం పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మోరే బిక్షపతి. రెంటాల వెంకటస్వామి. రెంటాల చిరంజీవి. మల్యాల భద్రయ్య. ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొని వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.

# తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామా చేయండి: డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 తెలుగు వెలుగు :**కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రనికి తీవ్ర అన్యాయం జరిగిందనీ, బీజేపీ తెలంగాణ పార్లమెంట్ సభ్యులు వెంటనే రాజీనామా చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీస్కొని రావాలని తెలంగాణ పై ఇంత వివక్ష చూపడం శోచనీయం అని నిరసనగా వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు పరిగి శాసనసభ్యులు టీ రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా స్థానిక రైల్వే స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపిన కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మధ్య తరగతి బడ్జెట్ కాదు.. కార్పొరేట్ బడ్జెట్







- ఏఐసీసీ,టీపీసీసీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హనుమకొండలో నిరసన కార్యక్రమం
- ఎమ్మెల్యే నాయిని పిలుపుతో పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు

**హనుమకొండ, ఫిబ్రవరి 3 (తెలుగు – వెలుగు):** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని, సామాన్యులకు ఏటువంటి ప్రయోజనం చేకూర్చేలా లేదని, ఈ బడ్జెట్ ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ ధ్వజమెత్తారు. సోమవారం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా వివక్ష చూపడపట్ల అఖిల భారత కాంగ్రెస్ కమిటీ,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా అశోక జంక్షన్ లో కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా, రాస్తారో ఒక చేపట్టి తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు బంక సరళం మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పై వివక్ష చూపడం సరికాదన్నారు.8 మంది ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండికూడా తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్న నిధులు తేవడం వారి పనితనానికి నిదర్శనం అని తెలిపారు.రాష్ట్రం నుంచి కేంద్రానికి వందల కోట్లు టాక్స్ రూపంలో కడుతున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు మంజూరు చేయకపోవడం దారుణమని విమర్శించారు.బీజేపీ పాలిత రాష్ట్రాలకు,ఎన్ డి ఎ కూటమి పాలిత రాష్ట్రాల్లో అధిక నిధులు విడుదల చేయడం సరికాదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు చైతన్య వంతులని బీజేపీ వ్యవహారాన్ని గమనిస్తున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తీరు మారకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు, ఈవి శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,పీసీసీ సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు జక్కుల రవి, మామిండ్ల రాజు,సయ్యద్ విజశ్రీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ అంకుస్,బంక సంపత్,నాయిని లక్ష్మా రెడ్డి, లీగల్ సెల్ రాజ్ కుమార్ నాయకులు పులి రాజు,కూర వెంకట్, మార్క విజయ్, సారంగం,నసీం జా, కుర్షిద్, నలుబోల సతీష్, చీకటి ఆనంద్, డాక్టర్ శ్రవణ్,నల్ల సత్యనా రాయణ, బాబాయ్, ధనుంజయ్,కోన శ్రీకర్,జాఫర్, హరిసింగ్, అరూరి సాంబయ్య, మేరీ,మున్నీ, సుగుణ, అనిల్, లహరి,రేవతి, సుకన్య,శ్వేత డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, ఓరుగంటి పూర్ణ, మనోహర్, రమేష్,దర్గా రవి,కొండ నాగరాజ పాల్గొన్నారు.





## జిల్లా ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే కె ఈ శ్యాం కుమార్

**పత్తికొండ,3 (తెలుగు - వెలుగు):**-కర్నూలు జిల్లా పత్తికొండ ఎమ్మెల్యే కే. ఈ. శ్యామ్ కుమార్ సోమవారం కొత్తగా వచ్చిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పత్తికొండ నియోజకవర్గం పరిరక్షణ కు తీసుకోవలసిన పలు అంశాల పై చర్చించారు. నియోజక వర్గంలో లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా అమలు చేయాలని ఎస్పీని కోరారు.ఎస్పీని కలిసిన వారిలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ,జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డికర్నూలు జిల్లా ఎస్పీని కలిశారు.

## ఘనంగా సరస్వతి పూజ



**కనేకల్ ఫిబ్రవరి 3 (తెలుగు - వెలుగు):** అనంతపురం జిల్లా కనేకల్ పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గజ్జల శ్రీనివాసులు మరియు గజ్జల భారతి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆధ్యాత్మిక ఆలోచనతో పాటు సంస్కారాన్ని పెంపొందించుకోవాలని కోరారు.పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులను సాధించాలని మరియు పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పదవ తరగతి విద్యార్థులకు తెలియజేశారు. భవిష్యత్తులో మీరు ఏ స్థానంలో ఉన్న మీ సొంత ఊరి అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు పదవ తరగతి, తొమ్మిదో తరగతి విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీలో ఇక నుంచి వాట్సాప్లో బస్ టికెట్లు బుక్ చేసుకున్న వారిని అనుమతించండి: రాష్ట్ర ప్రభుత్వం

**ఉరవకొండ ఫిబ్రవరి 3 (తెలుగు - వెలుగు):**ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన వాట్సాప్ ఆధారిత సేవల్లో భాగంగా ఆర్టీసీ బస్ టికెట్లను వాట్సాప్ ద్వారా బుక్ చేసుకున్న ప్రయాణికులను బస్సుల్లో అనుమతించాలని యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. దూరప్రాంత బస్ సర్వీసులు అన్నింటా వాట్సాప్ ద్వారా టికెట్ బుకింగ్ కు అవకాశం కల్పించినట్లు పేర్కొంది. దీనిపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్ని జిల్లాల అధికారులు, డిపో మేనేజర్లకు ఆదేశాలిచ్చింది.

## ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పులివెందుల ఫిబ్రవరి 3 (తెలుగు - వెలుగు):** వైసిపి ఆధ్వర్యంలో ఈ నెల 5 తేదీన తలపెట్టిన ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు కడపలో ఫిబ్రవరి 5 న ఉదయం 10 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే ఫీజు పోరు పోస్టర్లను సోమవారం పట్టణంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని వైసిపి నాయకులకు, కార్యకర్తలకు తరలివారాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ కిషోర్, వేముల మండలం వైసిపి అధ్యక్షుడు సాంబశివారెడ్డి, తొండూరు మండల అధ్యక్షుడు రవికుమార్ రెడ్డి, లింగాల మండలాధ్యక్షుడు బాబు రెడ్డి, పులివెందుల మున్సిపాలిటీ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రశ్నిస్తే దాడులు చేస్తారా ఇదెక్కడి న్యాయం?

- రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్

**రాయచోటి, ఫిబ్రవరి 3 (తెలుగు - వెలుగు):** బీసీలపై దాడులు చేయడం అమానుషం మేము బలహీనవర్గాలమని మా మీద దాడులు చేస్తారా అని రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలంలో జడ్పిటిసి అంబాబత్తిన రమాదేవి మహిళ అయినటువంటి వారి ఇంటిపై రాత్రివేళ ఎవరూ లేని వేళలో 20 నుంచి 30 మంది అల్లరి ముఖాలు, వారిముఖాలకు మాస్కులు కట్టుకొని వెళ్లి మాజీ సర్పంచ్ రెడ్డయ్య వారి కుమారుని చంపాలని ఉద్దేశంతో వారి ఇంటి పైకి వెళ్లారు రమాదేవి వారి కోడలిపై రౌడీలు కట్టలు రాడ్లు మరియు మరణాయుధాలతో వెళ్లి వారిని కొట్టి వాళ్లనుదుర్భాషలాడుతూ వాళ్ళ ఇంటిలోని ఫర్నిచర్ ని ఇంటి బయట ఉన్న వాహనాలను ధ్వంసం చేయడం దారుణం ఇలా చేస్తే దీన్ని అభివృద్ధి అంటారా



అయ్యా మీరు అభివృద్ధి చేయాలంటే చేయండి లేకపోతే చేయలేమని ప్రజలకు దండం పెట్టుకోండి అంతేగాని అడుగుతే వారిని అడిగిన వారి మీద భౌతిక దాడులు చేస్తూ వారి మీద తిరగా తప్పుడు కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురి చేయడమో ఇది రాజకీయం అనుకోదు మిమ్మల్ని నిజంగా ప్రజల మెచ్చుకోవాలి అంటే మీరు చెప్పిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చండి నిర్వహించకపోగా అడిగిన గొంతుల పైన దాడులు చేయడం ఇది నాయకుడు లక్షణాలు కావు నాయకుడంటే మీసాలు తిప్పడం తొడలు కొట్టడం ఎదుటివారి మీద దాడి చేయడం వారి మీద తప్పుడు కేసులు పెట్టించడం దీని నాయకుడు లక్షణం కాదు మీరు మమ్మల్ని ఎంత హింస పెట్టిన మేము వైయస్సార్ పార్టీని జెండాను వదిలేదే లేదు అనే విజయభాస్కర్ ధీజమెత్తారు ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం బీసీ అధ్యక్షులు నాగరాజు యాదవ్, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ సుగవాసి శ్యాం కుమార్ పాల్గొన్నారు

# ప్రపంచంలో దక్షిణ ముఖంగా ఉన్న ఏకైక సూర్య దేవస్థానం

- నేడు ఘనంగా రథ సప్తమీ వేడుకలు
- గౌతమ బుద్ధుడు స్వామివారికి త్రికాల పూజలు
- ఏపీలో రెండవ దేవస్థానం
- దక్షిణ భారత దేశంలో మూడవ స్థానం
- ప్రపంచంలో దక్షిణ ముఖంగా ఉన్న ఏకైక దేవస్థానం

**ఉరవకొండ ఫిబ్రవరి 3 (తెలుగు - వెలుగు):** ప్రత్యక్ష దేవుడు శ్రీ సూర్యనారాయణడి రథసప్తమి వేడుకలు శుక్రవారం భక్తులు అంగరంగ వైభవంగా భక్తులు నిర్వహిస్తున్నారు.ఓం నమో భగవతే సూర్యాయ నమః ప్రాతః కాలమున బ్రహ్మ దేవుని వలె,మధ్యాహ్న సమయమున నారాయణ స్వామి వలె, సాయం సంధ్యా సమయమున మహేశ్వరుని వలె త్రికాల పూజలు అందుకుంటున్నారు.అనంతపురం జిల్లాఉరవకొండ పట్టణం నుంచి బళ్లారికి వెళ్లే రహదారి నుండినాలుగు కిలోమీటర్లు ప్రయాణించిన బుదగవి గ్రామం వస్తోంది.13వ శతాబ్దంలో చోళ రాజులుఈ దేవస్థానాన్ని నిర్మించారు.మన రాష్ట్రంలో రెండవది గాను,దక్షిణ భారతదేశంలో మూడోదిగాను, యావత్ భారతదేశంలో ఎనిమిదవ దేవస్థానంగా ప్రపంచంలోదక్షిణ ముఖంగా ఉన్న ఏకైక సూర్య దేవస్థానం ఇది..దక్షిణ దిక్కుకు అధిపతి అయినా యముడు సూర్యుని కుమారుడు. ఈ దేవాలయంలో పూజ, యగ్న,సూర్య నమస్కారాలు చేసినా లేదా చేయించినా అపమృత్యు భయం తొలగిపోయి సర్వ రోగాలు నయమవుతాయనేది నగ్నసత్యం. ఇక ఇక్కడి దేవస్థానంలో



సూర్యనారాయణ స్వామికి అతని శిష్యుడు శ్రీరామదూత హనుమంతుడు సాస్టాంగ నమస్కారం చేస్తున్న శిల్పం ఒక విశేషం.సూర్య భగవానుడు సాక్షాత్తుశ్రీమన్నారాయణ ని ప్రతిరూపం.కనుక ఆయనను సూర్యనారాయణ అని అంటారు.సూర్యుడు ప్రత్యక్ష దైవం.సకల చరాచరాలకు ఆయన ప్రధాన ఆధారం.కనుక త్రిసంధ్యలను సూర్య రూపంలో ఉన్న శ్రీమన్నారాయణ నిఆరాధించాలి. ప్రాత కాలమున బ్రహ్మ దేవునివలె భాస్కరుడు ప్రకృతిలోతన జీవమును నింపి చైతన్యం చేస్తారు. మధ్యాహ్న సమయంలో నారాయణడి రూపంలో తన కిరణాల ద్వారా సృష్టిలోని సంకటాలను రూపుమాపి దృష్టిని, ఆరోగ్యాన్ని చేకూర్చుతాడు. దినమంతయు వెలుగు, ఆనందాన్ని నింపుతాడు. సాయం సంధ్యా సమయమున మహేశ్వరుని రూపంలో మానవాళి విశ్రాంతిని తాపచులకు ముక్తిని ప్రసాదిస్తారు సంధ్యా సమయంలో అస్టాద్రికి వెళ్ళు భాస్కరుని సౌందర్యం అద్భుతమైనది. సాయం సంధ్య యోగులకు బ్రహ్మ సాక్షాత్కారమునకు గూర్చినట్టు పవిత్ర సమయం. మానవులు తమ తమ ఇష్టమైన గణేశుడు పరమశివుడు విష్ణువు మొదలగు వారిని సూర్య మండలము నందు ఉండేడి వారిగా భావించి ధ్యానించుట పరిపాటి. ఇది శాస్త్రీయమైన విధానం. ప్రతి రథ సప్తమి భక్తులతో సూర్యుని ఆరాధించే పండుగ రథం దక్షణాయము నుండి ఉత్తరాయణం దిక్కున పయనం చేసే సమయానికి గుర్తుగా మహాభారత కాలం నుండి ఈ రథ సప్తమి జరుపబడుతుంది. ఈ రోజున మాఘ స్నానం, సూర్య నమస్కారాలు అరుణ పారాయణ హెూమం, దానం ధర్మం చేయుట వలన ఏడు జన్మలలో చేసిన పాపాలు తొలగునని శాస్త్ర గ్రంథాలలో తెలుపబడింది. కావున భక్తులు ఆలయంలో ప్రవేశించుటకు ముందు ఓం నమో భగవతే సూర్యాయ నమః మంత్రమును భక్తితో జపించుచూ మూడు,ఏడు,ఇరవై ఒక్క సార్లు ఆలయ ప్రదక్షిణలు గావించిన వారికి మనోభీష్టాలు తప్పక నెరవేరుతాయి అనేది ప్రతీతి. సూర్యనారాయణని నిష్ఠతో కొలిచే భక్తులకు అకాల మృత్యు భయాన్ని తొలగించి ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడు. ఇందులో ఎలాంటి సందేహం లేదు.స్థానిక ఒక కొండలో ఉన్న గవిలో బుద్ధుడు ధ్యానం ఆచరించాడు. అందుకే గ్రామానికి బుద్ధగవిగా పేరు వచ్చింది. బుద్ధగవి బూదగవిగా రూపాంతరం చెందింది. గౌతమ బుద్ధుడు సైతం ఇక్కడి దేవస్థానంలో స్వామివారికి త్రికాల పూజలు జరిపినట్టు స్థల పురాణం చెబుతుంది. ఎంతో ప్రసిద్ధి చెందిన సూర్యనారాయణ స్వామి దేవస్థానం ప్రపంచంలోనే దక్షిణ దిక్కున వెలసిన ఏకైక దేవస్థానం ఇది..

# మనోధైర్యం పెంచేందుకే మోడల్ ఎంసెట్: ఏఐయస్‌యఫ్

**అనంతపురం ఫిబ్రవరి 3 (తెలుగు - వెలుగు):** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్ పరీక్ష నిర్వహించడం జరిగింది ఈ పరీక్షా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు నారాయణస్వామి పివికేకే కళాశాల చైర్మన్ కిషోర్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి పాల్గొని మోడల్ ఎంసెట్ కొషన్ పేపర్స్ విడుదల చేశారు ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు అధ్యక్షత వహించారఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు నారాయణస్వామి పీవీకేకే కళాశాల చైర్మన్ కిషోర్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు అందరు కూడా బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రతి ఒక్క విద్యార్థులు ఒక మంచి ఉద్యోగం సాధించాలని కోరారు.. విద్యార్థులలో చైతన్యం మనోధైర్యం పెంచేందుకు ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇలాంటి పరీక్షలు నిర్వహించడం గర్వకారణం అని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో చాలామంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలలో ఫెయిల్ అయితే మాకు జీవితమే లేదు అన్న రీతిలో చాలామంది ఆత్మహత్యలు వైపు వెళ్తా ఉన్నారు.. ఓటమితో మొదలైన జీవితమే భవిష్యత్తులో గెలుపు కచ్చితంగా వస్తుంది ఆ గెలుపు మన పక్కన ఉన్నటువంటి వారు అందుకోలేని విధంగా ఉంటుందని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పరీక్షలో ఎవరు కూడా భయపడకుండా ధైర్యంగా ఉండాలన్నారు మన తల్లిదండ్రులు మన పైన ఎన్నో ఆశలు పెట్టుకొని కూలి పనులు చేసుకుంటూ మా బిడ్డలు మంచి స్థాయిలో ఉండాలని కష్టపడి చదివిస్తున్నారు వారి కష్టానికి ఫలితంగా ప్రతి ఒక్కరు మంచి ఉద్యోగం సంపాదించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారుమోడల్ ఎంసెట్ పరీక్ష నిర్వహించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాధా జ్యోతి జిల్లా ఉపాధ్యక్షులు వంశీ సహాయ కార్యదర్శి చందు నగర అధ్యక్షులు మంజు రాష్ట్ర సమితి సభ్యులు లలిత ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి జయకృష్ణ ప్రేమ్ పవన్ కుమార్ సంజు యశ్వంత్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు




# కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి ఆశయాలను కొనసాగిస్తాం: ఏఐఎస్ఎఫ్




**అనంతపురం ఫిబ్రవరి 3 (తెలుగు - వెలుగు):** నగరంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రధాన గేటు ముందు కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి 40వ వర్ధంతిని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయస్వామి మాట్లాడుతూ జిల్లాలో ఈవ్ టీజింగ్ - ర్యాగింగ్ కు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు, జిల్లాలో విద్యార్థినిలు నేడు ధైర్యంగా కళాశాలకు వచ్చి స్వేచ్ఛగా చదువుకుంటున్నారు అంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి లాంటి నాయకులు పోరాట ఫలితమేనని అన్నారు, ఆర్ట్స్ కళాశాలలో 1986 మధ్యకాలంలో అదే కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతూ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నాయకుడు గా ఉన్నటువంటి కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి కళాశాల ఆవరణలో జరుగుతున్న ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ కి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు కోల్పోయారని, అలాంటి గొప్ప నాయకుడి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికీ అక్కడక్కడ ప్రస్తుత సమాజంలో విద్యార్థినిలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ఏఐఎస్ఎఫ్ భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ సహాయ కార్యదర్శి చందు నగర అధ్యక్షులు మంజునాథ్ నగర కోశాధికారి నాని నాయకులు సమీర్ తేజ సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

మంగళవారం,
04 ఫిబ్రవరి 2025







ములుగు జిల్లా మల్లంపల్లి మండలం గ్రామంలో ఈ రోజు ఉదయం 6:10 సమయంలో మల్లంపల్లి బస్ స్టాండ్ ప్రాంతంలో TS24T9408 బులెరో వాహనం లో గోవులను అక్రమంగా తరలిస్తూ అతివేగం గా నడిపి అదుపు తప్పి టిఫిన్ సెంటర్ నడిపిస్తున్న ఈర్ల రవి గారిని ఆక్సిడెంట్ చేసి బండి నుండి డ్రైవర్ బయటకి దూకి తప్పించుకోవడం జరిగింది స్థానిక ప్రజలు బీజేపీ నాయకులు పోలీస్ లకి సమాచారం అందించడం జరిగింది. బొలెరో వాహనంను పోలీస్ స్టేషన్ కీ తరలించడం జరిగింది. – ములుగు జిల్లా, ఫిబ్రవరి 3 (తెలుగు – వెలుగు):

## పోలీస్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన కురుమ సంఘం నాయకులపై కేసు

**రామడుగు,ఫిబ్రవరి 3 (తెలుగు – వెలుగు):** రామడుగు మండలంలోని వెదిరా ఎక్స్ రోడ్ జాతీయ ప్రధాన రహదారిపై సోమవారంమధ్యాహ్నము 2:30 గంటల సమయంలో కురుమ కులస్థులు ధర్నా చెయడానికి వెదిర X రోడ్ వద్దకి చేరుకున్నారని అందిన సమాచారం మేరకు రామడుగు ASI తన సిబ్బందితో కలసి వెదిర X రోడ్ వద్దకి వెళ్లేసరికి మేకల ప్రభాకర్,వెముండ్ల శ్రీకాంత్,వెముండ్ల కనకయ్య,నాగరాజు,సంపత్ మరియు మరొ 20 మంది సభ్యులు రోడ్డు మీద ధర్నా చేస్తూ ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ, శాంతి భద్రతలకు భంగం కలిగించడానికి ప్రయత్నిచడం తొ పాటు అక్కడికి వెళ్లిన పోలీస్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించడం వలన వారిని పోలీస్ లు అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగ రామడుగు పోలీసులు తెలిపినారు.

## మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, ఫిబ్రవరి 3 (తెలుగు – వెలుగు):** బీజేపీ నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తల్లీ ఆరూరి వెంకటమ్మ మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, సోమవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి నివాసానికి వెళ్లి వెంకటమ్మ పార్థివ దేహనికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం..

- గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు..
- టీచర్స్ స్థానానికి ముగ్గురు..
- మొత్తం 13 సెట్ల నామినేషన్లు దాఖలు..
- నామినేషన్లు స్వీకరించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పమేలా సత్పతి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 3 (తెలుగు – వెలుగు):** మెదక్ నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం సోమవారం ప్రారంభమైంది. కరీంనగర్ కలెక్టరేట్లో ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 9 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు, టీచర్ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇందులో ఇద్దరు అభ్యర్థులు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానానికి రెండిట్లోనూ నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 13సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఛాంబర్లో నామినేషన్లను స్వీకరించారు. సోమవారం నాడు రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ నామినేషన్ల స్వీకరణ అనంతరం మాట్లాడుతూ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాను రిటర్నింగ్ అధికారిగా, వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు. 8, 9 తేదీల్లో ప్రభుత్వ సెలవులు ఉండడం వల్ల నామినేషన్లు స్వీకరణ జరగదని, ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈనెల 11న నామినేషన్ల పరిశీలన,13 న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. మార్చి 3 న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సందేహాలను నివృత్తి చేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేశామని చెప్పారు. అభ్యర్థులు రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి తూ.చ తప్పకుండా పాటించాలని ,ర్యాలీలు, సమావేశాలు, సభలు తదితర వాటికి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆమె కోరారు.నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు తగిన సూచనలు, సలహాలు అందించేందుకు అధికారులు హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు.



**గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి..** కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సిలివేరు శ్రీకాంత్ అనే అభ్యర్థి ఇటు గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు రెండు రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. అదేవిధంగా జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన దూడ మహిపాల్, మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడెంకు చెందిన గవ్వల లక్ష్మి, మేడ్చల్ కు చెందిన కంటే సాయన్న గ్రాడ్యుయేట్ స్థానానికి ఒక్కొక్క సెట్ నామినేషన్ వేశారు. హైదరాబాద్ కు చెందిన చాలిక చంద్రశేఖర్ గ్రాడ్యుయేట్ స్థానానికి రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. అలాగే అదిలాబాద్ కు చెందిన మంచికట్ల ఆశమ్మ ఒక సెట్టు నామినేషన్ దాఖలు చేశారు.**టీచర్స్ ఎమ్మెల్సీకి ముగ్గురు..** టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కూర రఘోత్తంరెడ్డి, చాలిక చంద్రశేఖర్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి ఒక్కొక్క సెట్టు నామినేషన్, సిలివేరు శ్రీకాంత్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఆయా అభ్యర్థుల నుంచి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పమేలా సత్పతి నామినేషన్లను స్వీకరించారు. పోలీసులు ఈ మేరకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా అధికారులు సిబ్బందిని అందుబాటులో ఉంచారు. కలెక్టర్ పమేలా సత్పతితో పాటు డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పవన్ కుమార్ ఆర్డిఓ కే మహేశ్వర్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## కురుమ కులస్తుల గుడిని కూల్చినందుకు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని జాతీయ ప్రధాన రహదారిపై రాస్తారోకో



**రామడుగు ఫిబ్రవరి 3 (తెలుగు – వెలుగు):** కురుమ కులస్తుల ఆధ్వర్యంలో హైవే దిగ్బంధం... రామడుగు మండలం కొక్కెర కుంట గ్రామంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బీరప్ప దేవాలయం గుడిని కూల్చిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో రామడుగు మండలం వెదిర ఎక్స్ రోడ్ జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారిని రాస్తారోకో చేపట్టి దిగ్బంధం చేశారు... ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ అగ్రవర్ణ కులస్తులు కొక్కరకుంట గ్రామంలో గుడిని కూల్చారని కూల్చిన గుడిని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే గుడిని కూల్చిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన రహదారి కావడంతో సుమారు గంటకు పైగా రాస్తారోకో చేపట్టడంతో రోడ్డుపై ట్రాఫిక్ సుమారు రెండు కిలోమీటర్లకు పైగా స్తంభించింది.. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి రాస్తారోకో చేపట్టిన కురుమ కులస్తులకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కరకుంట కురుమ సంఘం సంఘం నాయకులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా వసంత పంచమి మహోత్సవ వేడుకలు

- శ్రీమహాశక్తి దేవాలయానికి పోటెత్తిన భక్తులు
- అక్షర స్వీకార, పుస్తక పూజల కోసం భారీగా తరలివచ్చిన చిన్నారులు, విద్యార్థులు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 3 (తెలుగు – వెలుగు):** వసంత పంచమి సందర్భంగా కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కి , చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా మారిన శ్రీ మహాశక్తి దేవాలయంలోని శ్రీ మహాసరస్వతి అమ్మవారిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. అక్షర స్వీకార , పుస్తక పూజల కోసం చిన్నారులు, విద్యార్థులు భారీగా తరలివచ్చారు.శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆశీస్సులతో సోమవారం రోజున వసంత పంచమి మహోత్సవ పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 4 గంటలకు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతి అమ్మవార్లకు అభిషేకం, ఉదయం 7 గంటలకు శ్రీ మహా సరస్వతి దేవి పూజ, అభిషేకం, కుంకుమార్చన, ఉదయం 8 గంటలకు విద్యార్థుల సామూహిక పుస్తక పూజలు, చిన్నారుల అక్షర స్వీకారము కార్యక్రమాలను కన్నుల పండుగ చేపట్టారు. చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కి, చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా మారిన శ్రీ మహా సరస్వతి అమ్మవారితోపాటు శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాదుర్గ అమ్మవార్లు దేవాలయంలో కొలువుతీరి ఉండడంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి కరీంనగర్ జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టారు.



## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం!



**నడికూడా, ఫిబ్రవరి 3 (తెలుగు – వెలుగు):** 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఏనాడూ తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఒక్క రూపాయి కేటాయించలేదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నడికూడా మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ, బీజేపీ పార్టీ మొదటి నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా, అగౌరపరిచే విధంగా, ప్రజల ఆకాంక్షను అవమానించే విధంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే తెలంగాణకు ఏ రకంగా సహకరించడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి అనేక సార్లు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడంలేదని, విభజన హామీలను పరిష్కరించడం లేదని అన్నారు. బీజేపీ పార్టీ ఏ రాష్ట్రంలో ఆ రాష్ట్రానికి వేల కోట్ల నిధులు కేటాయించి రాజకీయంగా లబ్ది పొందే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కేంద్రం అంటే అన్ని రాష్ట్రాల కలయిక అని, దేశంలోని అన్ని రాష్ట్రాలను సమానంగా చూడకుండా వివక్ష చూపడం దుర్మార్గమని మండిపడ్డారు. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక విధాలా బడ్జెట్ కేటాయించిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. తెలంగాణలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, స్టీల్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగ్ రోడ్డు, సెంట్రల్ యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటి వంటి అనేక విజ్ఞప్తులు చేసిన ఏ ఒక్కటీ పట్టించుకోవడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలో లేదా, తెలంగాణ ప్రజలు పన్నులు కట్టడం లేదా.... దేశంలోనే అత్యధిక జీడిపి, అత్యధిక జీఎస్టి అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. అయిన తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని ప్రజలకు తెలిపేందుకే ఈరోజు కాంగ్రెస్ పార్టీ రోడ్డు ఎక్కిందని అన్నారు. తెలంగాణ బిజెపి ఎంపీలు నరేంద్ర మోడీకి గంగిరెద్దుల్లాగా తల ఊపడం తప్పితే తెలంగాణ రాష్ట్రానికి ఏం ఒరగబెట్టారని అన్నారు. తెలంగాణ నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు చవటలు, దద్దమ్మలు అని విమర్శించారు. వీళ్ళు పేరుకే కేంద్రమంత్రులని, తెల్లారి లేస్తే ప్రెస్ మీట్ లు పెట్టి కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి తెలంగాణ పై ప్రేమ ఉంటే, తెలంగాణ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుండి ఎన్ని నిధులు తెచ్చారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. నిజంగా మీకు తెలంగాణ పౌరుషం ఉంటే తెలంగాణకు నిధులకు తీసుకురావాలి లేదంటే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ రాష్ట్రం దేశంలో లేదా, తెలంగాణ తెలంగాణలో ఉన్నది మనుషులు కాదా అని ప్రశ్నించారు. కనీసం సర్పంచ్ కూడా కాకుండా దొడ్డి దారిన కేంద్ర ఆర్థిక మంత్రి అయితే క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు ఎలా తెలుస్తాయని దుయ్యబట్టారు. బిజెపి పార్టీ మొదటి నుండి తెలంగాణ పై వ్యతిరేకత చూపుతూ, రాజ్యాంగాన్ని, అంబేద్కర్ గారిని అవమానించే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇలాంటి మతతత్వ పార్టీ నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఇప్పటికైనా తెలంగాణ బిజెపి ఎంపీలు నరేంద్ర మోడీ దగ్గర మోకరిల్లకుండా తెలంగాణ అభివృద్ధికి నిధులు తీసుకురావాలని లేకపోతే వెంటనే మీ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పై వివక్ష చూపడం సరికాదన్నారు.8 మంది ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండికూడా తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్న నిధులు తేవడం వారి పనితనానికి నిదర్శనం అని తెలిపారు.రాష్ట్రం నుంచి కేంద్రానికి వందల కోట్లు టాక్స్ రూపంలో కడుతున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు మంజూరు చేయకపోవడం దారుణమని విమర్శించారు.బీజేపీ పాలిత రాష్ట్రాలకు,ఎన్ డి ఎ కూటమి పాలిత రాష్ట్రాల్లో అధిక నిధులు విడుదల చేయడం సరికాదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు చైతన్య వంతులని బీజేపీ వ్యవహారాన్ని గమనిస్తున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తీరు మారకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. మండల అధ్యక్షుడు తో పాటు కోడెపాక రాజయ్య నడికుడ మండలం ఎస్సీ సెల్ గౌర అధ్యక్షులు, దండు మొగిలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వున్నారు.

# సుంకాలపై కొరడా ఝళిపిస్తున్న ట్రంప్



**• ట్రంప్ చర్యలతో వచ్చే నష్టమేమీ లేదు**

**• ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసా**

**న్యూఢిల్లీ:** సుంకాలపై అమెనికా అధ్యక్షుడు ట్రంప్ కొరడా ఝళిపిస్తున్నారు. ట్రంప్ చర్యలతో వచ్చే నష్టమేమీ లేదని, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసాగా ఉన్నారు. ముందునుంచి హెచ్చరిస్తున్నట్టుగానే.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మెక్సికో, కెనడా, చైనా పైనా సుంకాల కొరడా ఝళిపించారు. అలాగే ఇప్పటికే పలుమార్లు భారత్‌ను టారిఫ్ కింగ్ అని విమర్శించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో భారత్ ఆందోళన చెందుతుందా..? అని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ కు ప్రశ్న ఎదురైంది. దీనికి ఆమె బదులిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దీనిపై ఎలాంటి ఆందోళన చెందడం లేదు. భారత్ తయారీ కేంద్రంగా ఉండాలని మేం కోరుకుంటున్నాం. మా సేవల రంగంలో బలంగా ఉన్నాం. సాఫ్ట్‌వేర్, ఏఐ, స్టెమ్ ఆధారిత పరిశోధనల పరంగా భారత్ స్వదేశీ సామర్థ్యం కలిగిఉంది. మన బలాలేంటో మనకు తెలుసు. సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉంది. భారత్‌లో అందుబాటులో లేని కొన్ని ఉత్పత్తులను మనం దిగుమతి చేసుకోవాలి. అలాంటి వాటిపై అధిక సుంకం విధించి, భారత్‌లోకి రాకుండా ఆపడం వల్ల ఏ ప్రయోజనం లేదు. ఉత్పత్తి, తయారీ, ఎంఎస్ఎంఈలకు సంబంధించి భారత్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉంది' అని మంత్రి వెల్లడించారు. ట్రంప్ వాణిజ్య యుద్ధ ప్రభావం భారత్‌పై ఎలా ఉండనుంది..? అనే ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు. 'ఆ టారిఫ్‌ల ప్రభావం పరోక్షంగా మనపైనా ఉండొచ్చు. అయితే అది ఏ స్థాయిలో ఉండనుందనేది ప్రస్తుతానికి అంచనా వేయలేం. మేం మాత్రం అత్యంత అప్రమత్తతతో పరిస్థితులను గమనిస్తున్నాం' అని తెలిపారు. దీర్ఘకాలిక మిత్రదేశాలైన కెనడా, మెక్సికోల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25? చొప్పున, చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10? సుంకం విధిస్తూ తాజాగా కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. తాము చేసిన సాయానికి ప్రతిఫలం ఇదా అని కెనడా వాపోగా, తాజా పరిణామాల వేళ తాము తలవంచబోమని మెక్సికో తేల్చిచెప్పింది. ట్రంప్ చర్యలపై మండిపడిన చైనా.. డబ్ల్యూటీవోలో సవాలు చేస్తామని ప్రకటించింది. ఇతర దేశాలను సుంకాలతో ప్రతిసారీ బెదిరించకుండా, ఫెంటానిల్ లాంటి సమస్యలను సొంతంగా పరిష్కరించుకోవాలని అమెరికాకు చైనా హితవు పలికింది.

# దూకుడు పెంచిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్




**• పనామా కాలువను స్వాధీనంచేసుకుంటామని ప్రకటన**

**• కీలక పరిణామాలు ఉంటాయిన హెచ్చరికలు**

**వాషింగ్టన్:** బాధ్యతలు చేపట్టకముందు నుంచే పొరుగుదేశాలపై హెచ్చరికలతో కయ్యానికి కాలు దువ్విన అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు అన్నంత పనీ చేసేలాగే కన్పిస్తున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలతో విరుచుకుపడిన ఆయన.. తాజాగా 'పనామా కాలువ 'పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న ట్రంప్ త్వరలోనే ఇందుకు సంబంధించి కీలక పరిణామాలు ఉంటాయన్నారు. బలవంతపు చర్యలు ఉండొచ్చనే సంకేతాలివ్వడం గమనార్హం. 'పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోంది. మేం దాన్ని చైనాకు ఇవ్వలేదు. కానీ, ఒప్పందాన్ని పనామా ఉల్లంఘిస్తోంది. అందుకే కాలువను తిరిగి తీసుకోవాలనుకుంటున్నాం. లేదా త్వరలోనే దీనికి సంబంధించి శక్తిమంతమైన చర్య ఉండబోతోంది' అని ట్రంప్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అయితే, దీనికి బలగాల అవసరం ఉండకపోవచ్చని అన్నారు. ఇదిలాఉండగా.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆదివారం పనామా అధ్యక్షుడు జోస్‌రౌల్ ములినోతో భేటీ అయిన సంగతి తెలిసిందే. 'పనామా కాలువ విషయంలో చైనా జోక్యాన్ని, నియంత్రణను అడ్డుకోవాలి. లేదంటే వాషింగ్టన్ తగిన చర్యలు తీసుకుంటుంది' అని ములినోతో అగ్రరాజ్య విదేశాంగ మంత్రి గట్టిగా చెప్పారు. ఈ భేటీ అనంతరం పనామా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'అమెరికా దురాక్రమణకు మేం భయపడబోం' అని తెలిపారు. చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. మరోవైపు చైనా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్ నుంచి తాము వైదొలుగుతున్నట్లు పనామా అధ్యక్షుడు ప్రకటించారు. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ములినో నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో చేరేందుకు 2017లో చైనాతో చేసుకున్న ఒప్పందాన్ని తాము పునరుద్ధరించబోమని ఆయన వెల్లడించారు. పనామా కాలువను 1914లో అమెరికా నిర్మించింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య జరిగిన ఒప్పందం మేరకు 1999 డిసెంబరులో దీన్ని పనామాకు ఇచ్చేసింది. అయితే, అమెరికా వాణిజ్య, నావికాదళ నౌకల నుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలు చేస్తోందని.. వీటిని తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేశారు. లేదంటే ఆ కాలువను తిరిగి వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో ఇరుదేశాల మధ్య వివాదం రాజుకుంది.

# అయోధ్య మందిరం ప్రధాన పూజారి ఆరోగ్య పరిస్థితి విషమం



లక్నో: అయోధ్యలోని రామ జన్మభూమి మందిరం ప్రధాన పూజారి మహంత్ సత్యేంద్ర దాస్(85)కు ఆదివారం బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. ఆయన పరిస్థితి విషమంగా ఉంది. సత్యేంద్ర దాస్‌ను సంజయ్ గాంధీ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎస్‌జిపిజిఐ)కి తరలించారు. 'శ్రీ సత్యేంద్ర దాస్‌కి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. ఆయన డయబెటిక్, హైపర్‌టెన్సివ్‌తో బాధపడుతున్నారు. ఎస్‌జిపిజిఐలో ఆదివారం చేరారు. ప్రస్తుతం న్యూరాలజీ వార్డ్ హెచ్‌డియూలో ఉన్నారు' అని హాస్పిటల్ తన ప్రకటనలో పేర్కొంది.ఆయన పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ ఆయన వింటున్నారని, పరిస్థితి కాస్త నిలకడగానే ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. నిర్వాణి అఖాడకు చెందిన మహంత్ సత్యేంద్ర దాస్ చాలా కాలం రామ మందిర పూజారిగా ఉన్నారు. ఆయనకు 20 ఏళ్లున్నప్పుడే ఆధ్యాత్మిక మార్గానికి మళ్లారు. సత్యేంద్ర దాస్ మీడియా వ్యక్తులు సహా అందరికీ అందుబాటులో ఉండేవారు. అయోధ్య ఉద్యమం నుంచే అందరికీ గౌరవనీయుడిగా మారారు. సత్యేంద్ర దాస్ త్వరగా కోలుకోవాలని అయోధ్యలోని విహెచ్‌పి ప్రతినిధి శరద్ శర్మ ప్రార్థిస్తున్నారు.

# యమునా కాలుష్యం నివారణపై కానరాని చిత్తశుద్ధి !




ఢిల్లీ ఎన్నికల పుణ్యమా అని..యమునా కాలుష్యంపై మరోమారు పతాక శీర్షికలో వార్తలు చెలరేగాయి. ఈ విషయంలో ఇంతకాలం అటు ఢిల్లీ ప్రభుత్వం కానీ, ఇటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కానీ పట్టించు కోవడం లేదు. గంగా కాలుష్యం గురించి పదేళ్లుగా వల్లెవేస్తున్న మోడీ దానిని పునరుజ్జీవింపచేసే ప్రయత్నాలు పెద్దగా చేయడం లేదు. యమునా కాలుష్యానికి కారణం ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం తప్ప మరోటి కాదు. కాలుష్యాన్ని తొలగించే ప్రయత్నాలు చేస్తామని ఇరు పార్టీలు ఎక్కడా ప్రకటించలేదు. ప్రజలపై చిత్తశుద్ధి లేదనడానికి వీరి ప్రచార తీరే నిదర్శనం. ప్రధానంగా బిజెపి గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉంది. ఆప్ కూడా పదేళ్లుగా ఢిల్లీలో అధికారంలో ఉంది. అయినా ఈ సమస్యను పదేళ్లలో గుర్తించి చర్యలకు ఉపక్రమించలేదు. ఎక్కడా వీరికి చిత్తశుద్ధి కానరాలేదు. నీటి కాలులష్యాన్ని రాజకీయ కోణంలో చూపించి, లబ్ది పొందాలన్న దుగ్ధ రెండు పార్టీలది. వీరికి చిత్తశుద్ధి లేదని చెప్పడానికి ఇంతకన్నా పెద్ద ఉదాహరణ అక్కర్లేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఈ క్రమంలో బిజెపిని దెబ్బతీసే ప్రయత్నంలో భాగంగా యమునా కాలుష్యంపై దుమారం రేపారు. అయితే దీనిపై చర్యలు తీసుకోవాల్సిన బిజెపి సహజంగానే ఎదురుదాడికి దిగింది. కేజ్రీవాల్ తీరును తప్పు పట్టింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసే ప్రయత్నంలో ఉన్న బిజెపి ఆప్ ను దెబ్బతీసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి పార్టీ మారేలా చేస్తున్నారు. అలాగే యమున విషయంలో కూడా సానుకూలంగా స్పందించి కాలుష్యరహిత యమునను చేద్దామన్న సంకల్పం ప్రకటించలేదు. ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి ఆమ్‌ఆద్మీ పార్టీ, బిజెపి, కాంగ్రెస్ పోటీపడుతున్నాయి. ముఖ్యంగా ఆమ్‌ఆద్మీ పార్టీకి ఈసారి గెలిచే అవకాశం లేకుండా బిజెపి సర్వశక్తులూ ఒడ్డుతోంది.ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జెపి నడ్డాలు ప్రచారంలో దూకుడు పెంచారు. కేజీ్రవాల్‌పై విమర్శలు గుప్పించడంలో భాగంగా యమునా కాలుష్యంపై ఎదురుదాడికి తెగించారు. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈసారి తమదే విజయమని ఢంకా బజాయిస్తున్నారు. మరోవైపు కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, యపి సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు.ఈ తరుణంలో యమునా నదిపై రగడ ఆమ్‌ఆద్మీ, బిజెపి పార్టీల మధ్య వ్యవహారం రచ్చగా మారింది. యమునానది కాలుష్యం కావడానికి హర్యానా ప్రభుత్వమే కారణమని కేజీ్రవాల్ ఆరోపించడం రాజకీయ దుమారం రేపింది. యమునను విషతుల్యం చేశారని ఆరోపించారు. తాను బతికి ఉన్నంతవరకు యమునా నది నీటిని ఢిల్లీ ప్రజలు తాగకుండా చేస్తానని కూడా కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రధాని తాగే నీటిలో ఎవరైనా విషం కలుపుతారా అంటూ కేజ్రీవాల్ తీరుపై ప్రధాని మోడీ మండిపడ్డారు. మొత్తంగా ఇదో ఎన్నికల ప్రచారాశంగా మారింది. అంతేగానీ యమునా కాలుష్య నివారణకు సవాళ్లుగా మారివుంటే బాగుండేది. కానీ అలా చేసే దమ్ము,ధైర్యం వీరికి లేదు. అయితే యమున కాలుష్యంపై వచ్చి లేదా చేసిన ఆరోపణలపై మాత్రం హర్యానా ప్రభుత్వంతోపాటు కేంద్రఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఇది రెండు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడమవుతుందని, ఢిల్లీ జల్‌బోర్డు ఉద్యోగులు విషాన్ని ఎలా గుర్తిస్తున్నారో చెప్పాలని ఎన్నికల కమిషనర్ కోరారు. ఈ మేరకు కేజీ్రవాల్‌కు నోటీసులు పంపారు. యమునా నదిలో అమోనియా కలియడంవల్ల విషపూరితం కాకుండా నివారించ వలసిన బాధ్యత ఢిల్లీ ఆప్ ప్రభుత్వానిదేనని ఎన్నికల కమిషనర్ గుర్తుచేశారు. మరోవైపు హర్యానా సిఎం నయాబ్‌సింగ్ సైనీ యమునా నదిని తాగడం వైరల్ అయింది. ఆయన నీటిని తాగినట్టు నటించారే తప్ప అసలు తాగలేదని, నోట్లోని నీటిని వెంటనే ఉమ్మేశారని కేజీ్రవాల్ ఆరోపించారు. హర్యానా సిఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగి ఊసేసిన వీడియో క్లిప్‌ను కేజీ్రవాల్ పోస్టు చేశారు. అమోనియో కాలుష్యం కారణంగా యమునా నీరు ఢిల్లీ ప్రజలకు ప్రాణాంతకంగా మారిందన్న తనపై కేసు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని కేజీ్రవాల్ ధ్వజమెత్తారు. మొత్తంగా యమునానది కాలుష్య కాసారాంగా మారిందన్నది నిజం. అది తాగడానికి పనికి రానంతంగా తయారయ్యిందన్నది కూడా నిజం, ఈ విషయంలో ఇరు ప్రభుత్వాలు చేతగానితనాన్ని బయటపెట్టుకున్నాయి. ఏ పార్టీ అయినా, ప్రభుత్వమైనా, ప్రజల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలి. సమస్య ఉత్పన్నం అయితే స్పందించి, పరిష్కార మార్గం చూపాలి. కానీ అలా జరగడం లేదన్నదే బాధ. తాగునీటి సమస్యను పరస్పరం భూతద్దంలో చూపించి ఓట్లవేట సాగించడం దుష్టరాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న యము నా నది రగడ కూడా అంతే. ఎన్నికలు వచ్చేవరకు యమునా నది సమస్య ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టలేదు. సమస్య ఉందని తెలిసి కూడా పట్టించుకోలేదు. వాస్తవానికి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కేజీ్రవాల్ యమునా నదిని ప్రక్షాళనం చేస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ సమస్యను విస్మరించారు. ఢిల్లీ ఒక్కటే కాదు...ప్రధాన నదులు కాలుష్య కాసారాలుగా మారాయి. అయినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ సమస్యలపై చిత్తశుద్ధి లేని ఈ పార్టీలకు గట్టిగా బద్ధి చెప్పాల్సి ఉంది. నదుల కాలుష్యానికి తీసుకుంటున్నచర్యలను కేంద్రం వివరించాలి. ఏ మేరకు ఎలాంటి ప్రయత్నాలు చేశారో చెప్పాలి. ఎంతకాలంలో నదుల కాలుష్యాన్ని అరికట్టగలరో ప్రజలకు హామీ ఇవ్వాలి. అప్పుడే ప్రజలు నమ్మతారు.

# సంజూ శాంసన్‌కు తీవ్ర గాయం

● నెల రోజుల పాటు అతను ఆటకు దూరమయ్యే అవకాశాలు



టీమిండియా స్టార్ వికెట్ కీపర్ సంజూ శాంసన్‌కు తీవ్ర గాయమైనట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో ఆదివారం జరిగిన ఐదో టీ20లో సంజూ శాంసన్ ఇండెక్స్ ఫింగర్ విరిగినట్లు సమాచారం. జోఫ్రా ఆర్చర్ వేసిన బౌన్సర్ సంజూ గ్లోవ్స్‌కు బలంగా తాకడంతో చూపుడు వేలు విరిగినట్లు తెలుస్తోంది. గాయం తీవ్రత ఎక్కువగా ఉందని, నెల రోజుల పాటు అతను ఆటకు దూరమయ్యే అవకాశాలు ఉన్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఈ గాయం కారణంగా అప్‌కమింగ్ రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌కు సంజూ శాంసన్ దూరం కానున్నాడు. ఐపీఎల్ 2025 ఆరంభ మ్యాచ్‌లకు కూడా అతను దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం సంజూ శాంసన్.. తన స్వస్థలం తిరవనంతపురం వెళ్లాడు. త్వరలోనే బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో చేరి రిహాబిలిటేషన్ తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఎన్‌సీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత సంజూ మళ్లీ ఆటను మొదలు పెట్టనున్నాడు. 'సంజూ శాంసన్ కుడి చేతి చూపుడు వేలు విరిగింది. ఈ గాయం నుంచి కోలుకోవడానికి అతనికి ఐదు నుంచి 6 వారాల సమయం పట్టనుంది. కాబట్టి అతను రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడే అవకాశాలు లేవు. జమ్మూ కశ్మీర్, కేరళ మధ్య ఫిబ్రవరి 8–12 మధ్య పుణె వేదికగా జరగనుంది. ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లకు కూడా అతను దూరమయ్యే ఛాన్స్ ఉంది.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపాడు. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో సంజూ శాంసన్ దారుణంగా విఫలమయ్యాడు. ఐదు మ్యాచ్‌ల్లోనూ పుల్ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు. ఆఖరి టీ20లో గంటకు 150 కిలోమీటర్ల వేగంతో జోఫ్రా ఆర్చర్ వేసిన మూడో బంతినే సంజూ శాంసన్ గ్లోవ్స్‌కి బలంగా తాకింది. అయితే సంజూ శాంసన్ గాయంపై ఇప్పటి వరకు బీసీసీఐ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. సంజూ శాంసన్ సైతం స్పందించలేదు. రాజస్థాన్ రాయల్స్ సారథిగా వ్యవహరిస్తున్న సంజూ శాంసన్ దూరమవ్వడం ఆ జట్టుకు తీరని లోటే. మార్చి 21 నుంచి ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.ఆ సమయంలోపు అతను కోలుకుంటాడని సంజూ ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీలో బుమ్రా ఆడేనా?

● మెడికల్ స్కాన్ కోసం బెంగళూరుకు బుమ్రా




భారత ప్రముఖ పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా త్వరలో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనడంపై ఇంకా స్పష్టత రాలేదు. ఆస్ట్రేలియాలో జరిగిన 5వ టెస్టులో గాయపడిన బుమ్రా అప్పటి నుండి జాతీయ జట్టు తరఫున ఏ మ్యాచ్ ఆడలేదు. ఇంగ్లండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌లో కూడా అతను అందుబాటులో లేడు. బీసీసీఐ వైద్య బృందం అతన్ని ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధంగా ఉంచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇదిలా ఉంటే, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రాహుల్ లాంటి భారత సీనియర్ ఆటగాళ్లు రంజీ ట్రోఫీలో పాల్గొని తమ ఆటను మెరుగుపర్చుకున్నారు. మహ్మద్ షమీ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. అయితే బుమ్రా విషయంపై ఇంకా స్పష్టత లేదు. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, బుమ్రా తన వెన్నునొప్పికి సంబంధించి తాజా స్కాన్ కోసం బెంగళూరుకు వెళ్లాడు. ఈ స్కాన్ రిపోర్ట్ ఆధారంగా వైద్య బృందం, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి నివేదికను అందించనుంది. ఆ నివేదిక ఆధారంగా బుమ్రా తిరిగి పోటీ క్రికెట్ ఆడగలడా అనే విషయంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇంగ్లండ్‌తో జరిగే తొలి రెండు వన్డేలకు బుమ్రా అందుబాటులో ఉండడంలేదని అజిత్ అగార్కర్ వెల్లడించాడు. బుమ్రా ఫిబ్రవరి ప్రారంభంలో వైద్య బృందం నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్సు పొందిన తర్వాత, వన్డే సిరీస్ చివరి మ్యాచ్‌కు తిరిగి రావచ్చని సూచించారు. "బుమ్రా ప్రస్తుతం ఐదు వారాల విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతని మెరుగుదలపై ఆధారపడి, ఫిబ్రవరిలో మరింత సమాచారం తెలుస్తుంది. బీసీసీఐ ఫిజియో నుండి అప్‌డేట్ రాగానే, అతని మళ్లీ క్రికెట్‌కు తిరిగి వచ్చే అవకాశంపై స్పష్టత వస్తుంది," అని అగార్కర్ వివరించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బుమ్రా పూర్తిగా కోలుకోవాలని భారత జట్టు కోరుకుంటోంది. అతని గాయం పూర్తిగా నయం అయితేనే, అతను పెద్ద టోర్నమెంట్‌లో ఆడే అవకాశముంటుంది. బుమ్రా ఆరోగ్యంపై మరింత స్పష్టత వచ్చే వరకు అతని ఛాంపియన్స్ ట్రోఫీ పాల్గొనడం అనిశ్చితంగానే ఉంది. భారత జట్టు మేనేజ్‌మెంట్, బీసీసీఐ వైద్య బృందం బుమ్రా ఫిట్‌నెస్‌పై నిరంతరం నజరుపెడుతోంది. గతంలో గాయాల కారణంగా కొన్ని ప్రధాన టోర్నమెంట్లకు దూరమైన అనుభవం ఉన్న బుమ్రా, ఈసారి పూర్తిగా కోలుకుని ఛాంపియన్స్ ట్రోఫీ కోసం సిద్ధంగా ఉండాలని జట్టు కోరుకుంటోంది. అతని లేకపోవడం భారత బౌలింగ్ విభాగానికి దెబ్బతీసే అవకాశం ఉన్నందున, సెలక్షన్ కమిటీ కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. బుమ్రా పూర్తిగా కోలుకుని తిరిగి జట్టులో చేరితే, భారత బౌలింగ్ దళం మరింత బలంగా ఉండే అవకాశముంది.

# మహిళ జట్టుకు భారీ నజరానా

● రూ.5 కోట్ల రివార్డ్ ప్రకటించిన బీసీసీఐ

మహిళల అండర్–19 టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న భారత జట్టుకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. జట్టు సభ్యులతో పాటు సహాయ సిబ్బందికి కలిపి రూ.5 కోట్లు అందజేయనున్నట్లు వెల్లడించింది. అండర్–19 మహిళల ప్రపంచకప్ సాధించినందుకు అభినందనలు తెలిపింది. మలేషియాలో జరిగిన అండర్–19 మహిళల టీ20 ప్రపంచ కప్ 2025 ఫైనల్ మ్యాచ్?లో సౌతాఫ్రికాపై 9 వికెట్ల తేడాతో టీమ్?ఇండియా ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్?. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. టీమ్‌ఇండియా బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ దక్కించుకున్నారు. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమ్‌ఇండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో 1 వికెట్? కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష (44 పరుగులుబీ 33 బంతుల్లో: 8%ఇ%4) స్వల్ప ఛేదనలో అదరగొట్టింది. సనికె చక్లె (26 పరుగులు) రాణించింది. సౌతాఫ్రికా బౌలర్లలో రెనెకె 1 వికెట్ దక్కించుకుంది. ఇక ఈ టోర్నీలో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లోనూ భారత్ నెగ్గింది. ఈ టోర్నీలో తెలుగమ్మాయి గొంగడి త్రిష అద్భుతంగా రాణించింది. ఇప్పటికే టోర్నీలో సెంచరీ బాదేసింది. ఫైనల్?లోనూ మూడు వికెట్లతో రాణించింది. అటు ఛేదనను కూడా దూకుడుగా ఆరంభించింది. ఈ మ్యాచ్?లో పరుగులు చేసింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. భారత్ వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచింది. తెలుగు క్రికెటర్ గొంగడి త్రిష టోర్నీ ఆసాంతం బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటింది.

# టీ20ఐల్లో డబుల్ సెంచరీలు కూడా సాధ్యమే!

20 క్రికెట్‌లో సెంచరీ సాధించడం ఒక సవాలు. ఇప్పటికే కొందరు ఆటగాళ్లు సెంచరీలు సాధించి, పొట్టి ఫార్మాట్‌లోనూ ఈజీగా సెంచరీలు సాధించొచ్చని చూపిస్తున్నారు. ముఖ్యంగా భారత క్రికెట్‌లో ముగ్గురు యువ ఆటగాళ్ళు ఈ ఫార్మాట్‌లో ప్రావీణ్యం సంపాదించినట్లు కనిపిస్తోంది. వీరికి సెంచరీ సాధించడం అనేది వెన్నతో పెట్టిన విద్యలా మారింది. 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సులో ఈ ముగ్గురు బ్యాట్స్‌మెన్‌ల బ్యాటింగ్ ఎంత ప్రాణాంతకంగా ఉందంటే, ఈ బ్యాట్స్‌మెన్స్ టీ20లో డబుల్ సెంచరీ సాధించడానికి ఎంతో దూరంలో లేరని అనిపిస్తుంది. ముగ్గురు బ్యాట్స్‌మెన్‌ల గణాంకాలే ఇందుకు నిదర్శనం. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ బ్యాట్స్‌మన్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ స్థానాన్ని సాధించలేకపోయాడు. 2018లో జింబాబ్వేపై 172 పరుగులు చేసిన ఆరోన్ ఫించ్ అంతర్జాతీయ టీ20లో అతిపెద్ద ఇన్నింగ్స్ ఆడిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. కానీ, ఈ రికార్డు 2 ఫిబ్రవరి 2025న తృటిలో సేవ్ అయింది. టీమిండియా స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ వయసు 23 ఏళ్లు మాత్రమే. అయితే, టీ20, టెస్టు ఫార్మాట్లలో తన బ్యాటింగ్‌తో అగ్రశ్రేణి జట్లకు కూడా భయం పుట్టించాడు. జైస్వాల్ ఇప్పటివరకు టీమ్ ఇండియా తరపున 23 మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతని పేరు మీద ఒక సెంచరీ ఉంది. అదే సమయంలో, జైస్వాల్ కూడా 84, 93 పరుగుల అజేయ ఇన్నింగ్స్‌లతో సహా 5 అర్ధసెంచరీలు చేశాడు. జైస్వాల్ స్టైల్ ఎంత ప్రాణాంతకం అంటే భవిష్యత్తులో ఈ ఫార్మాట్‌లో డబుల్ సెంచరీ కూడా సాధించగలడు అని తెలుస్తోంది. యువరాజ్ సింగ్ శిష్యుడు అభిషేక్ శర్మ పొట్టి ఫార్మాట్‌లో డేంజరస్ ప్లేయర్‌గా మారాడు. తుఫాన్ ఆటతో ఈజీగా సెంచరీలు బాదేస్తున్నాడు. ఫిబ్రవరి 2న 24 ఏళ్ల అభిషేక్ శర్మ ఇంగ్లండ్‌పై విధ్వంసం సృష్టించాడు. అతను కేవలం 54 బంతుల్లో 135 పరుగుల భయంకరమైన ఇన్నింగ్స్‌తో దడ పుట్టించాడు. అభిషేక్ ఎన్నో రికార్డులను బద్దలు కొట్టాడు. ఈ ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 13 సిక్సర్లు ఉన్నాయి. టీ20లో భారత్‌కు ఇదే అత్యధిక స్కోరు. 4 ఓవర్లు మిగిలి ఉండగానే అనుకోకుండా అభిషేక్ వికెట్ కోల్పోయాడు. లేకుంటే డబుల్ సెంచరీ సాధించడం పెద్ద విషయం కాదు. అభిషేక్ 17 మ్యాచ్‌ల్లో 2 సెంచరీలు, హాఫ్ సెంచరీలు అతని పేరిట ఉన్నాయి. ఈ జాబితాలో కేవలం 22 ఏళ్ల వయసున్న తిలక్ వర్మ కూడా చేరిపోయాడు. దక్షిణాఫ్రికా టూర్‌లో సెంచరీ సాధించడం ద్వారా భారత్ వెలుపల సంచలనం సృష్టించాడు. దేశంలో అయినా, విదేశాల్లో అయినా తిలక్ వర్మ బ్యాట్‌తో సందడి చేస్తూనే ఉంటారు. ఇటువంటి పరిస్థితిలో, అతను టీ20లో డబుల్ సెంచరీ సాధించడాన్ని సవాలుగా స్వీకరించే సత్తా కూడా ఉంది.




# ఆస్ట్రేలియన్ క్రికెట్ 2025 అవార్డ్స్ ..

- అలన్ బోర్డర్ మెడల్‌ను గెలుచుకున్న ట్రావిస్ హెడ్

ఆస్ట్రేలియన్ క్రికెట్ అవార్డ్స్ 2025 ప్రకటించారు. ఈసారి ట్రావిస్ హెడ్ (30) ప్రతిష్టాత్మకమైన అలన్ బోర్డర్ మెడల్‌ను గెలుచుకున్నాడు. అలానే మెన్స్ వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును కూడా అందుకున్నాడు. హెడ్ గత సంవత్సరంలో ఆస్ట్రేలియా తరఫున అద్భుతంగా రాణించాడు. టెస్టులు, వన్డేలు, టీ20%×%లలో కలిపి 1,427 పరుగులు చేశాడు. టెస్టులు, టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆసీస్ ప్లేయర్‌గా నిలిచాడు. వన్డేల్లో రెండో స్థానం కైవసం చేసుకున్నాడు. బ్యాటింగ్‌లో దూకుడు, కీలక సమయాల్లో పరుగులు చేయగల సత్తాతో హెడ్ ప్రత్యేక గుర్తింపు పొందాడు. అతడి కెరీర్‌ను 2021 యాషెస్ సిరీస్‌లో బ్రిస్బేన్‌లో చేసిన సెంచరీ మలుపు తిప్పింది. అప్పటి నుంచి హెడ్ అటాకింగ్‌ని అలవాటుగా మార్చుకున్నాడు. 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్‌పై అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆసీస్ వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అలన్ బోర్డర్ మెడల్‌ను ప్రతి సంవత్సరం ఆస్ట్రేలియా అత్యుత్తమ మేల్ క్రికెటర్‌కి ప్రదానం చేస్తారు. ఆటగాళ్లు, మీడియా, అంపైర్‌ల నుంచి స్వీకరించిన ఓట్ల ఆధారంగా విజేతను ఎంపిక చేస్తారు. హెడ్ 208 ఓట్లతో గెలిచాడు. తర్వాతి స్థానాల్లో జోష్ హేజిల్‌వుడ్ (158 ఓట్లు), పాట్ కమిన్స్ (147 ఓట్లు) ఉన్నారు. శ్రీలంక టెస్ట్ పర్యటనలో ఉన్న హెడ్ ప్రత్యక్షంగా అవార్డును అందుకోలేకపోయాడు. వర్చువల్‌గా అవార్డును స్వీకరించాడు. తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపాడు. మరోవైపు బెలిండా క్లార్క్ అవార్డు (ఉత్తమ మహిళా క్రికెటర్)ను అన్నాబెల్ సదర్లాండ్ గెలుచుకుంది. మెన్స్ %ట20×% ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా ఆడమ్ జంపా నిలిచాడు. మహిళల %ట20×% ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును జార్జియా వేర్‌హామ్ అందుకుంది. డొమెస్టిక్ దేశీయ ప్లేయర్స్ ఆఫ్ ది ఇయర్‌గా బ్యూ వెబ్‌స్టర్ (మెన్స్, జార్జియా వోల్ (ఉమెన్స్) నిలిచారు. బ్రాడ్‌మాన్ యంగ్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు సామ్ కొన్‌స్టాస్‌ను వరించింది.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పిన గోల్ కీపర్

- కెరీర్‌లో 131 గోల్స్ సాధించిన రొసారియో సెని

ఫుట్‌బాల్ గేమ్‌లో గోల్స్ చేయడంలో అరుదైన రికార్డు నెలకొల్పిన గోల్ కీపర్ గురించి విన్నారా? ఎక్కడైనా గోల్ కీపర్ గోల్స్ ఆపుతాడు కానీ? చేస్తాడా? అంటారా? దాదాపు అలా జరగదు. కానీ బ్రెజిల్ గోల్ కీపర్ 'రోసారియో సెని' మాత్రం ప్రత్యేకం. ఫుట్‌బాల్ గోల్ కీపర్‌గా ఉంటూనే తన కెరీర్‌లో 100 కంటే ఎక్కువ గోల్స్ చేశాడు. ఏకంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సొంతం చేసుకున్నాడు. రొసారియో సెని తన కెరీర్‌లో ఫ్రీ–కిక్‌లు, పెనాల్టీల ద్వారా 131 గోల్స్ చేశాడు. కొన్ని నివేదికలు 128 గోల్స్ అని చెబుతున్నాయి. రొసారియో సెని సావో పాలో ఫుట్‌బాల్ క్లబ్ తరఫున రెండు దశాబ్దాలకు పైగా (1990–2015) ఆడాడు. 2015లో 42 సంవత్సరాల వయస్సులో సావో పాలో నుంచి రిటైర్ అయ్యాడు. అతడు వాస్తవానికి గోల్ కీపర్. కోర్టులో లాస్ట్ డిఫెండర్‌గా, బాల్ గోల్ వెళ్లకుండా ఆపడం అతడి బాధ్యత. అయినా అతడి కెరీర్‌లో ఫ్రీ–కిక్‌ల ద్వారా 59 గోల్స్, పెనాల్టీ కిక్‌ల ద్వారా 69 గోల్స్ చేశాడు. సెనీకి సంబంధించిన మరో ఆసక్తికర విషయం ఏంటంటే, దాదాపు తన కెరీర్ మొత్తం 'సావోపాలో ఫుట్‌బాల్ క్లబ్'తోనే గడిచింది. అతడు క్లబ్ తరఫున అత్యధికంగా 1237 మ్యాచ్‌లు ఆడాడు. బ్రెజిల్ జాతీయ జట్టు తరఫు 17 మ్యాచ్‌లు ఆడాడు. అయితే జాతీయ జట్టు తరఫున ఒక్క గోల్ కూడా చేయలేకపోయాడు. సావోపాలోతో 25 సంవత్సరాలు గడిపిన సెని, క్లబ్ కోసం అనేక ట్రోఫీలు గెలిచాడు. ఇందులో 20 మేజర్ టైటిల్స్ ఉన్నాయి. ఇందులో మూడు బ్రెజిలియన్ డొమెస్టిక్ లీగ్ టైటిల్స్, రెండు కోపా లిబర్టాడోర్స్, ఒక ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ ఉన్నాయి. సెని 2005 ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. వ్యక్తిగతంగా గోల్డెన్ బాల్ అవార్డు గెలుచుకున్నాడు. సెనితో పాటు పరాగ్వే దిగ్గజ గోల్ కీపర్ లూయిస్ చిలవర్ట్ కూడా గోల్స్ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడు. తన కెరీర్‌లో 67 గోల్స్ చేశాడు. కానీ స్కోరింగ్ పరంగా సెని కంటే చాలా వెనుకబడి ఉన్నాడు.





# రూ. 300 కోట్ల క్లబ్‌లో చేరిన "సంక్రాంతికి వస్తున్నాం"

విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అంతేగాకుండా తెలుగులో ఈ రికార్డు సాధించిన తొలి చిత్రంగా రికార్డు నమోదు చేసింది. మరోవైపు టాలీవుడ్ నుంచి సీనియర్ నటులలో రూ.300 కోట్ల క్లబ్‌లో ఎంటర్ అయిన నటుడిగా వెంకీ మామ రికార్డు సృష్టించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అంతర్జాతీయ స్థాయిలో టాప్ కంపెనీ సీఈఓ సత్య ఆకెళ్ల (అవసరాల శ్రీనివాస్)భారత్ పర్యటనకు వస్తారు. ఈ నేపథ్యంలో తమ రాష్ట్రానికి పెట్టుబడుల కోసం ఆయనను ముఖ్యమంత్రి (నరేశ్) తెలంగాణకు ఆహ్వానిస్తారు. పార్టీ ప్రెసిడెంట్ (వీటీవీ గణేశ్) స్పెషల్ పార్టీ అని సత్య ఆకెళ్లను తన ఫాంహౌస్‌ను తీసుకెళ్లడంతో కొందరు దుండగులు సత్య ఆకెళ్లను కిడ్నాప్ చేసి.. జైల్లో ఉన్న తమ అన్న పప్పా పాండేను విడుదల చేయాలని డిమాండ్ చేస్తారు. ఇక సత్య కిడ్నాప్ అంశం బయటకు వస్తే రాష్ట్ర పరువు పోతుందని భావించిన సీఎం మాజీ పోలీసాఫీసర్ ఐడీ రాజు (వెంకటేశ్)ని తేవాలనుకుంటాడు. అయితే నిజాయితీ గల ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన వైడీ రాజు రాజమండ్రిలో తన భార్య (ఐశ్వర్యరాజేశ్) పిల్లలతో హాయిగా గడుపుతుంటాడు. దీంతో రాజును తీసుకొచ్చేందుకు సత్యకు సెక్యూరిటీ ఇచ్చిన అతని మాజీ ప్రేయసి (మీనాక్షి చౌదరి) వెళ్తుంది. ఇంతకీ రెస్క్యూ ఆపరేషన్ చేసేందుకు వైడీ రాజు ఒప్పుకున్నాడా..? మీనాక్షి, రాజు విడిపోయేందుకు కారణాలేంటి.. ప్రేయసి వచ్చాక రాజు భార్య ఎలా మారింది.. సత్య ఆకెళ్లను కిడ్నాప్ నుంచి రాజు కాపాడాడా..? అన్నదే కథ.

# ప్రళయ కాల రుద్రుడిగా ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్ నటించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేసింది. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు, శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోస్టర్‌ని పంచుకుంది. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది.




# గోవా ఆత్మహత్య చేసుకున్న కబాలి నిర్మాత కేపీ చౌదరి

ప్రముఖ నిర్మాత కేపీ చౌదరి (కృష్ణప్రసాద్) ఆత్మహత్య చేసుకున్నారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కేపీ చౌదరి గోవాలో బలవన్మరణానికి పాల్పడ్డారు. సోమవారం ఉదయం పోలీసులు వెళ్లి చూసేసరికి ఆయన నిర్జీవంగా కనిపించారు. దీంతో పోలీసులు ఆత్మహత్య కేసు నమోదు చేసుకున్నారు. కేపీ చౌదరి పూర్తి పేరు కృష్ణప్రసాద్ చౌదరి. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించాడు. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కబాలి సినిమా తెలుగు వర్షన్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించారు. పలు తెలుగు, తమిళ సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. సర్దార్ గబ్బర్ సింగ్, అర్జున్ సురవరం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వంటి పలు సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. అయితే నిర్మాతగా మారిన తర్వాత కేపీ చౌదరికి కలిసి రాకపోవడంతో గోవాలో ఓమ్ పబ్‌ను స్టార్ట్ చేశాడు. అక్కడ కూడా లాస్ రావడంతో తనకు ఉన్న పరిచయాలతో సెలబ్రెటీలకు డ్రగ్స్ విక్రయాలు చేయడం మొదలుపెట్టారని అప్పట్లో వార్తలు వచ్చాయి.హైదరాబాద్‌లోని వరలక్ష్మీ టిఫిన్స్ డ్రగ్స్ కేసులోనూ కేపీ చౌదరి నిందితుడిగా ఉన్నారు.





# ఇప్పుడు పోస్టర్‌తో బయట, త్వరలో పోస్టర్‌లో లోపట..

**• ఆసక్తికరంగా మోనాలిసా పోస్టు**

మహా కుంభ మేళాలో వైరల్ అయిన పూసలమ్ముకునే 16 ఏళ్ల అమ్మాయి మోనాలిసా భోస్లే బాలీవుడ్ ఛాన్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. హిందీ సినిమా 'ది డైరీ ఆఫ్ మణిపూర్'తో తెరంగేట్రం చేసేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలో నటించేందుకు మోనాలిసా నుంచి రచయిత, దర్శకుడు సనోజ్ మిశ్రా సంతకం కూడా తీసుకున్నారు. చిత్రీకరణ సైతం ఈ నెలలోనే ప్రారంభం కాబోతోంది. ఈ క్రమంలో తన సినీ ప్రయాణంపై మోనాలిసా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. థియేటర్ బయట అల్లు అర్జున్ పుష్ప-2 పోస్టర్ పక్కన నిలబడిన ఫొటోను మోనాలిసా ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఇప్పుడు పోస్టర్ బయట నిలబడ్డానని, త్వరలోనే పోస్టర్‌లో కనిపిస్తానంటూ తెలిపింది. 'ఈ రోజు పోస్టర్ బయట. రేపు పోస్టర్ లోపల. కాలచక్రం అంటే ఇదే. త్వరలోనే ముంబైలో కలుద్దాం. అల్లు అర్జున్ పుష్ప-2' అంటూ' ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ఆమెకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు.

# గ్రామీ అవార్డులో సత్తాచాటిన భారత సంతతి మహిళ

సంగీత రంగంలో ప్రతిష్ఠాత్మకంగా అందించే 67వ 'గ్రామీ అవార్డుల' ప్రదానోత్సవం అమెరికాలోని లాస్‌ఏంజిల్స్‌లో ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ సంగీత దర్శకులతో పాటు సింగర్స్ హాజరై సందడి చేశారు. ఇక ఈ అవార్డు వేడుకలలో భారత సంతతికి చెందిన ఇండో-అమెరికన్ సింగర్, వ్యాపారవేత్త చంద్రికా టాండన్ అవార్డు అందుకుంది. చంద్రిక రూపొందించిన 'త్రివేణి' అనే ఆల్బమ్ బెస్ట్ న్యూ ఏజ్ యాంబియంట్ ఆర్ చాంట్ ఆల్బమ్‌గా అవార్డును దక్కించుకుంది. ఉత్తమ లాటిన్ పాప్ ఆల్బమ్‌కి గాను పాప్ సింగర్ షకీరా అవార్డును అందుకోగా.. ఉత్తమ డ్యాన్స్ పాప్ రికార్డింగ్ విభాగంలో చార్లీ %శజశ% అవార్డును దక్కించుకుంది. గ్రామీ అవార్డుల అందుకున్న వారి లిస్ట్ చూసుకుంటే..



# నేను సినిమాల్లోకి రావటానికి కారణం ఆమె : నిధి అగర్వాల్

అందాల భామ నిధి అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ ఆ అందుకుంటుంది. యంగ్ హీరోలతో మొదలు పెట్టి ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసే రేంజ్ కు ఎదిగింది ఈ వయ్యారి భామ. నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.తొలి సినిమా ఫ్లాప్ అయినా కూడా ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత అక్కినేని హీరో అఖిల్ సరసన సినిమా చేసింది. అఖిల్ నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. వరుస ఫ్లాప్స్ పలకరిస్తున్న సమయంలోనే పూరి సినిమాలో ఛాన్స్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా లో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్వించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత క్రేజీ ఆఫర్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్, పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో బిజీగా గడుపుతున్న ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ బీగా మారాయి. నిధి అగర్వాల్ అంత ఈజీగా హీరోయిన్ అవ్వలేదు. ఎన్నో కష్టాలు భరించింది ఈ అమ్మడు. మొదటి సినిమా సమయంలో దాదాపు రెండేళ్లు సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగిందట. తన కష్టాల గురించి ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె చూసి తాను కూడా సినిమాల్లోకి



రావాలనుకున్నా.. ఆమెను ఇన్స్పిరేషన్‌గాతీసుకున్నా.. మొదట్లో ఇంట్లో ఒప్పుకోలేదు. ఆతర్వాత నన్ను ఎంకరేజ్ చేశారు. దాదాపు రెండేళ్ల పాటు ఆఫీసుల చుట్టూ తిరిగాను. ఆఫీసుల చుట్టూ తిప్పించుకొని ఆతర్వాత అవకాశం లేదు అంటూ పంపించేశారు. మైఖేల్ మున్నా సినిమా ఆడిషన్‌కి వెళ్తే దాదాపు 300 మందిలో అదృష్టం బాగుండి నేను సెలక్ట్ అయ్యాను. ఆ సినిమా చూసి నాకు నాగ చైతన్య 'సవ్యసాచి'లో చాన్స్ వచ్చింది అని చెప్పు కొచ్చింది నిధి అగర్వాల్.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656